Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:160
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ఆదివారం 17, డిసెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## జీడిమెట్లలో భారీగా గంజాయి స్వాధీనం



2లో..

# వాడీవేడీగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం
- కాంగ్రెస్ 50 ఏళ్ల పాలన అంటూ కెటిఆర్ విమర్శలు
- ఘాటుగా తిప్పికొట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కొందరు ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదంటూ కౌంటర్



**హైదరాబాద్,డిసెంబర్16 :** తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనపై కెటిఆర్ ప్రస్తావించగా డిప్యూటి సిఎం భట్టి, పొన్నం ప్రభాకర్‌లు అడ్డుకున్నారు. తెలంగ్రాణ ఏర్పడ్డ పదేళ్ల గురించి ఇక్కడ చర్చ చేయాలన్నారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేచి కెటిఆర్ వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇచ్చారు. గవర్నర్ ప్రసంగం పూర్తిగా తప్పులతడకే అని.. తాము ఎప్పటికీ ప్రజాపక్షమే తెలంగాణ పక్షమే.. కాంగ్రెస్ ఎప్పటికీ విపక్షమే అన్న కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్ మండిపడ్డారు. కేటీఆర్‌ను ఎన్ఆర్ఐ అంటూ సెటైర్ విసిరారు. కొంతమంది ఎన్ఆర్ఐలకు ప్రజాస్వామ్యం గురించి చెప్పినా అర్థం కాదన్నారు. అచ్చోసిన ఆంబోతులా పోడియంకు వస్తాం అంటే సరికాదన్నారు. పోతిరెడ్డిపాడుకు పొక్క పెట్టినరోజు మాట్లాడిన నాయకుడు పీజేఆర్ తమ నేత అని చెప్పుకొచ్చారు. చీమలు పెట్టిన పుట్టలో జొర్రినట్టు కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చారని వ్యాఖ్యలు చేశారు. కేకే మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారన్నారు. గత పాలన గూర్చి మాట్లదుడామంటే ఒక రోజంతా చర్చ పెడదామన్నారు. గత పాలనలో పాపం ఉందంటే ఆనాటి పాలకుల్లో చాలా మంది ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని తెలిపారు. కేసీఆర్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుడిగా అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తుచేశారు. కేసీఆర్‌కు సింగిల్ విండో ఎన్నికలలో పోటీచేసే అవకాశం ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవన్నారు. ప్రతి పక్షాలను గౌరవించే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతుకుందు ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ తమిళిసై ప్రసంగం పూర్తిగా తప్పులతడకగా ఉందన్నారు. సభ్యుడిగా దీనికి తాను సిగ్గుపడుతున్నా నన్నారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపిన వారి మీద నెపాన్ని నెడుతున్నారని విమర్శించారు. దీన్ని తాను ఖండిస్తున్నానన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఒక్కటి కూడా వాస్తవం లేదన్నారు. తాము ఎప్పటికీ ప్రజాపక్షమే... అలాగే తెలంగాణ పక్షమేనన్నారు.. కాంగ్రెస్ ఎప్పటికీ విపక్షమేనన్నారు. కేటీఆర్ ప్రసంగాన్ని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ పాలన పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 9 ఏళ్ల పాలన గుర్తుచేస్తున్న వారికి అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం గురించి చెప్పాలని కేటీఆర్ సభలో చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం జరిగిన అరాచకాలను కూడా గుర్తు చేసుకోవాలన్నారు. ప్రగతి భవన్‌కు వెళ్లి అక్కడ కేసీఆర్ పేరుపై మట్టి మిగతా 2లో..

## అసెంబ్లీలో మరోమారు పోతిరెడ్డిపాడు పొగ



2లో..

- ఆనాడు హారతులు పట్టారన్న మంత్రి కెటిఆర్
- ఎదుర్కొన్నదే మా నాయకుడు పిజెఆర్ అన్న సిఎం రేవంత్
- వైఎస్‌తో విభేదించే బయటకు వచ్చామన్న హరీష్ రావు

## తెలంగాణను అప్పలకుప్పగా చేశారు

- మిగులు బడ్జెట్‌తో ఇస్తే ఐదులక్షల కోట్ల అప్పు పెట్టారు
- కెటిఆర్ వ్యాఖ్యలపై డిప్యూటి సిఎం భట్టి ఆగ్రహం

2లో..



# గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ' చర్చ

- దివాళాకోరు రాజకీయాలు
- రాష్ట్రం దివాళా తీయలేదు
- ఢిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారు
- పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి
- గవర్నర్ ప్రసంగంలో సత్యదూరమైన మాటలు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన బీఆర్ఎస్
- గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు
- ఇందిరమ్మ రాజ్యంలో గంజి కేంద్రాల దుస్థితి
- గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేదు
- ఎక్కడ చూసినా మంచినీటి సమస్యలు ఉండేవి
- శాసనసభ సమావేశాల్లో కేటీఆర్?



**హైదరాబాద్,డిసెంబర్16 :** తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి కాకుండా, ఢిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వచ్చిన ప్రభుత్వం అప్పుల గురించి మాట్లాడుతుంది కానీ, ఆస్తుల గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్ర ప్రజల కోసం అప్పులు చేశామని, సంపద సృష్టించామని కేటీఆర్అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్రం దివాళా తీయలేదని, దివాళాకోరు రాజకీయాలు చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంలో సత్యదూరమైన మాటలు కనిపించాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన ఉంటామని స్పష్టం చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు తప్ప మరేమి మిగతా 2లో..

# ప్రగతిభవన్ గడీలు బద్దలు కొట్టాం

- విద్యుత్ పై పచ్చి అబద్ధాలు
- విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ అనేది అబద్ధం
- తెలంగాణ పదో స్థానంలో ఉందని కేంద్రం చెప్పింది
- రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానం
- మా పార్టీ, మా ఇష్టం అనేది చెల్లదు
- గతంలో ప్రగతిభవన్‌లోకి హెూంమంత్రికి ప్రవేశంలేదు
- అసెంబ్లీల్లో సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్,డిసెంబర్16 :** విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ అనేది పచ్చి అబద్ధమని సీఎం రేవంత్ రెడ్డి పలికారు. విద్యుత్ తలసరి వినియోగంలో తెలంగాణ పదో స్థానంలో ఉందని కేంద్రం చెప్పినట్లు పునరుద్ఘాటించారు. కోటి ఎకరాలకు కాల్వల ద్వారా నీరు ఇస్తే, పంపుసెట్ల సంఖ్య ఇంకా ఎందుకు పెరిగిందని నిలదీశారు. 2014లో పంపుసెట్ల సంఖ్య 19 లక్షలు ఉంటే ఇవాళ 29 లక్షలు ఉన్నాయని తెలిపారు. రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానంలో ఉందని, గత పదేళ్లలో 8 వేలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సీఆర్ నివేదిక చెప్పినట్ల రేవంత్ గుర్తుచేశారు. రైతుబీమా కింద 1.21 లక్షల మంది రైతులకు పరిహారం ఇచ్చారని, పంటల బీమా పథకం అమలు చేసి ఉంటే ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావని విచారం వ్యక్తం చేశారు. రైతు పంటలకు, రైతు జీవితానికి బీమా, ధీమా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. రైతు బతికి ఉన్నప్పుడు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం చనిపోయాక రూ.5 లక్షలు ఇచ్చిందని విమర్శించారు. వరి వేస్తే, ఉరే అని చెప్పిన కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మిగతా 4లో..

## ప్రజానాడి



# ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్యంలో భాగం

- కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలి
- కమిట్‌మెంట్‌తో ఇచ్చిన హామీలు అమలు చేయండి
- ఇవాళ సభలో సభ్యుల చర్చ ఆరోగ్యకరంగా ఉంది..
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్,డిసెంబర్16 :** 'ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగం. ఈ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటుందో చూస్తాం,'అని అనడం మంచిది కాదని, కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. పాత ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలన చేసి పని చేయాల్సి ఉంటుందన్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి మిగతా 2లో..

# అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యం

### వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రపై మోడీ



**న్యూఢిల్లీ,డిసెంబర్16 :** అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖీ సంభాషించారు. 'మోదీ గ్యారెంటీ వెహికల్' దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరాలని ఆయన ఆకాంక్షించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో 'వికాస్ సంకల్ప్ యాత్ర'ను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ సంకల్ప్‌ను మిగతా 2లో..

# బిఆర్ఎస్ నాయకులు పాస్‌పోర్టులు సీజ్ చేయాలి

- బిఆర్ఎస్ నాయకులు పాస్‌పోర్టులు సీజ్ చేయాలి
- అవినీతిలో కూరుకున్న నేతలు పారిపోయే ప్రమాదం
- దేశమంతా ప్రధాని మోడీ గాలి వీస్తోంది
- వచ్చేది మళ్లీ బిజెపి ప్రభుత్వమే
- కరీంనగర్ సభలో పార్టీ కార్యదర్శి బండి సంజయ్

3లో..

# దేశంలో మరోసారి కోవిడ్ కలకలం

## కేరళలో కొత్తగా వెలుగులోకి కోవిడ్ సబ్‌వేరియయంట్

**కేరళ,డిసెంబర్16 :** దేశంలో మరోసారి కోవిడ్ కేసుల్లో పెరుగుదల కనపిస్తోంది. తాజాగా కేరళలో కొత్తగా కోవిడ్ సబ్‌వేరియయంట్ వెలుగులోకి వచ్చింది. జేఎన్1సబ్‌వేరియయంట్‌ని కనుగొన్నారు.చైనాలో కేసులకు కారణమవుతున్న ఈ వేరియయంట్‌ని తొలిసారిగా కేరళలో గుర్తించారు. సబ్‌వేరియయంట్, .2.86 వేరియయంట్‌గా కూడా పిలుస్తారు. మొదటిసారిగా సెప్టెంబర్ 2023లో అమెరికాలతో ఇది కనుగొనబడింది. ప్రస్తుతం ఈ కొత్త వేరియయంట్ గుర్తించడంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన పెరుగుతోంది. -19 సబ్-వేరియయంట్ .1 కేసు డిసెంబర్ 8న కేరళలో కనుగొనబడింది. 79 ఏళ్ల మహిళ శాంపిల్లను పరీక్షించగా ఈ కొత్త వేరియయంట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియయంట్ వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు మానవుడి రోగ నిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇంతకముందు సింగపూర్ దేశంలో ఒక భారతీయ టూరిస్ట్‌కి కూడా .1 సబ్-వేరియయంట్ ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిలో దీన్ని కనుగొన్నారు. ఆ తర్వాత దేశంలో మరెక్కడా కూడా ఈ వేరియయంట్ కనిపించలేదు. తాజాగా కేరళలో వెలుగులోకి రావడంతో వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. కోవిడ్-19 వేరియయంట్ 2.86కి .1 సబ్ వేరియయంట్. ఈ వేరియయంట్ ద్వారా ఇప్పటి వరకు ఆస్పత్రిలో చేరడం, తీవ్రమైన అనారోగ్యానికి గురికాలేదని అరోరా చెప్పారు. దాదాపుగా ఏడు నెలల అనంతరం భారత్‌లో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయ్. ఇప్పటికే పలు పాశ్చాత్య దేశాల్లో 1 వ్యాప్తి పెరుగుతోంది.

# యువగళం సభకు 6లక్షల మంది రాక

## పవన్ కళ్యాణ్ రావడం లేదన్న అచ్చన్న

**అమరావతి,డిసెంబర్16 :** భోగాపురం మండలం పోలిపల్లి సమీపంలోని భూమాత లేఅవుట్‌లో ఈ నెల 20వ తేదీన నిర్వహించే యువగళం పాదయాత్ర ముగింపు సభకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రావడం లేదని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 20వ తేదీన పోలిపల్లి గ్రామంలో యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నారు. ఆ సభకి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు , నారా లోకేష్ పాల్గంటారు. ఈ సభకి రాష్ట్రం నలుమూలల నుం చి లక్షల మంది కార్యకర్తలు హాజరుకానున్నారు. ఈ సభకి 16 కమిటీలు ఏర్పాటు చేశాం. ఈ సభకి 6 లక్షలు మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. వైసీపీ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. వైసీపీలోని అనేకమంది టీడీపీలో చేరడానికి రెడీ అవుతున్నారు. ఇది యువగళంలో భాగంగానే జరుగుతుంది. ఈ మధ్య చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో మ్యానిఫెస్టో సిద్ధం కాకపోవడంతో ఈ సభకి పవన్ కళ్యాణ్ హాజరుకావడం లేదు. త్వరలో పూర్తి మ్యానిఫెస్టో సిద్ధమైన తర్వాత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యలో భారీ సభ నిర్వహిస్తాం. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు ఎద్దేవ చేశారు.

# శాసనసభ 20కి వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్16 :** తెలంగాణ శాసనసభ సమావేశాలు డిసెంబర్ 20కి వాయిదా వేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. గవర్నర్ తమిళిసై ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఆమోదం తరువాత తెలంగాణ శాసనసభ బుధవారానికి వాయిదా పడింది. అంతకుముందు సభలో వాడివేడిగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్, పేపర్ లీకేజీ, ప్రగతి భవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మార్పులు లాంటి అంశాలపై ప్రసంగించగా.. మాజీ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో బదులిచ్చే ప్రయత్నం చేశారు.

# శాంతిభద్రతల విభాగంలో కృషికి అవార్డులు

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసుల ఎంపి

## డీజీపీ డిస్క్ అవార్డుల ప్రదానం: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి




**అమరావతి,డిసెంబర్16 :** రాష్ట్రవ్యాప్తంగా 2022లో క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీలు, డిఐజిలు, ఐజి లు, అడిషనల్ డిజిలను గుర్తించి వారు అందించిన సేవల అర్హత అదరంగా 65 మందికి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను,మెడల్స్ ను ఈ రోజు మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ప్రదానం చేశారు. 15 మంది ఎస్పీలు గోల్డ్ మెడల్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐపిఎస్ లు సిల్వర్ మేడల్స్, 05 మంది డిఎస్పీలు,ఏఎస్ఐ లు బ్రోంజ్ మేడల్స్ ను డిజిపి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కన్విక్షన్ బేస్ పోలిసింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి సిపి/ఎస్పీ తమ పరిధిలోని అత్యంత ముఖ్యమైన ఐదు/ఆరు కేసులు తమ పర్యవేక్షణలో ప్రతిరోజు షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా ఈ సంవత్సరం తీవ్రమైన నేరాల నమోదు శాతంలో గణనీయంగా అదుపు చేయడం జరిగింది. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత సంవత్సరం(2022) నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నాము. ఈ విధానం ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గత సంవత్సరంలో గుర్తించిన 165 కేసుల్లో న్యాయస్థానాలలో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి 100? శాతం నిందితులకు శిక్షలు విధించిన కోర్టులు. అదేవిధంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలైన అవినీతి నిరోధక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఇంటలిజెన్స్, ఏపిఎస్పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుంది. త్వరలోనే వారికి కూడా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డులను అందించడం జరుగుతుంది. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందించడం జరుగుతుంది. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఈ మెడల్స్ అందించడం ద్వారా మరింత ఉత్సాహంతో వారు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహద పడుతుందని వివరించారు.

# విద్యావ్యవస్థను గాలికొదిలేసిన జగన్

## మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ విమర్శలు

**అమరావతి,డిసెంబర్16 :** విద్యాప్రమాణాలు గాలికి వదిలేసి.. విద్యావ్యవస్థను సీఎం జగన్‌రెడ్డి పాతాళానికి నెట్టేశాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి రాష్ట్ర విద్యారంగంలో సాధించింది శూన్యం అన్నారు. శనివారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...నాడు-నేడు పేరుతో అవినీతికి పాల్పడి.. ఇంటర్ బోర్డుకి చెందిన కోట్లరూపాయలు కాజేసి బోర్డుని జగన్ నిర్వీర్యం చేశాడు. 60 వేల ఉపాధ్యాయ పోస్టుల్లో ఒక్క పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. ఉపాధ్యాయులకు ఇచ్చిన సీపీఎస్ రద్దు హామీని విస్మరించి.. వారిని మద్యం దుకాణాలవద్ద కాపలా పెట్టాడు. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లుగా తనపార్టీ...తనవర్గం వారిని నియమించి యూనివర్శిటీలను వైసీపీ కేంద్రాలుగా మార్చాడు. అంగన్ వాడీ కేంద్రాలకు అందించే చిక్కీల కొనుగోళ్లలో రూ.200కోట్లు.. 8వ తరగతి విద్యార్థులకు అందించే ట్యాబ్‌ల కొనుగోళ్లలో రూ.221కోట్లు కొట్టేశాడు. విద్యానాణ్యతా ప్రమాణాల్లో టీడీపీ ప్రభుత్వంలో దేశంలో 3వ స్థానంలో ఉన్న ఏపీ.. జగన్ హయాంలో 19వ స్థానానికి పడిపోయింది. టీడీపీ ప్రభుత్వంలో పదోతరగతి ఉత్తీర్ణతాశాతం 92.9 శాతముంటే, జగన్ హయాంలో అది 69.76కు పడిపోయింది. ఏపీలో 84లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 44లక్షల మందికే అమ్మఒడి అందించి, మిగిలిన విద్యార్థులను విద్యకు దూరం చేశాడు. నాలుగేళ్లలో మూడేళ్లు అమ్మఒడి కింద రూ.25 వేల కోట్లు అందించి... నాన్నబుడ్డి ద్వారా లక్షకోట్లు పేదల నుంచి జగన్ కొట్టేశాడు' అని మహమ్మద్ షరీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ నాయకులు పాస్‌పోర్టులు సీజ్ చేయాలి

- బిఆర్ఎస్ నాయకులు పాస్‌పోర్టులు సీజ్ చేయాలి
- అవినీతిలో కూరుకున్న నేతలు పారిపోయే ప్రమాదం
- దేశమంతా ప్రధాని మోడీ గాలి వీస్తోంది
- వచ్చేది మళ్లీ బిజెపి ప్రభుత్వమే
- కరీంనగర్ సభలో పార్టీ కార్యదర్శి బండి సంజయ్



**కరీంనగర్,డిసెంబర్16 :** ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకుల పాస్ పోర్టులను సీజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే వారు దేశం విడిచిపోయే ప్రమాదం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు.దేశమంతా మోదీ గాలి వీస్తోంది. 350 సీట్లతో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. శనివారం నాడు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం జరిగింది. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అలాగే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు. వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టాలి. వాళ్లపై చర్యలు తీసుకోవాలి. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం సీజ్ చేయాలి. లేకుంటే విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. వీరితోపాటు ఇన్ని అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారు. వాళ్ల పాస్ పోర్టును కూడా స్వాధీనం చేయాలి. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలోనూ కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుంది. ఇక బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతే. బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి. అధికారంలో ఉన్నన్నాళ్లు అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలి. లేనిపక్షంలో వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలి అని బండి సంజయ్ కుమార్ కోరారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామని మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆ మాటలు అనడానికి సిగ్గుండాలని అన్నారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారని అన్నారు. 6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారో చెప్పాలన్నారు. ప్రభుత్వ భూములన్నీ ఎందుకు అమ్ముకున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకియ్యలేదు? నిరుద్యోగ భ్రుతి ఎందుకివ్వలేదు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు. దేశమంతా మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ గాలి వీస్తోంది. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోదీ అధికారంలోకి వస్తారని సర్వే సంస్థలు చెబుతున్నాయి. తెలంగాణలోనూ మోదీగాలి వీస్తోంది. మనకు పోటీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సోదిలో కూడా ఉండదు. మనం చేయాల్సిందల్లా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ ఇంటింటికీ తీసుకెళ్లడమే. ఈ విషయంలో కొంత వెనుకబడ్డాం? ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని బండి సంజయ్ కోరారు.

# గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో వాడీవేఢీ' చర్చ

(మొదటిపేజీ తరువాయి)

లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ పాలన తెస్తామని కాంగ్రెస నేతలు మాట్లాడుతున్నారని ఇందిరమ్మ రాజ్యంలో గంజి కేంద్రాల దుస్థితి వచ్చిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ లేదు, మంచినీటి సమస్యలు ఉండేవని, నల్గొండలో ఫ్లోరైడ్ బాధలు, దేవరకొండలో పసిపిల్లల అమ్మకాలు, పాతబస్తీలో మైనార్టీ తీరని బాలికల వివాహాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ సభ్యులు మిడిసిపడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 24 గంటల కరెంట్ కోసం అప్పులు చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్క ఏడాది కూడా క్రాప్ హాలీడే ఇవ్వని ఘనత కేసీఆర్‌కు దక్కుతుంది. మా పాలనలో అప్పులు గురించే చెప్తున్నారు.మేము సృష్టించిన ఆస్తుల గురించి చెప్పట్లేదు. గవర్నర్ ప్రసంగంలో పౌరసరఫరాల శాఖ గురించి అబద్ధాలు చెప్పారు. నిరుద్యోగుల అంశంలో ఆత్మహత్యలు తక్కువ ఉన్న రాష్ట్రం తెలంగాణ అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగంలో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యుత్ ప్లాంట్లు కట్టడం తప్పా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ట్రాన్స్‌కో ఆస్తులు రూ.24,470 కోట్లు, జెన్‌కో రూ.53,963 కోట్లు సృష్టించాం. యాదాద్రి పవర్ ప్లాంట్‌ను పూర్తి చేయాలని కోరుతున్నాం. రాష్ట్రంలో అప్పుల కంటే ఆస్తులు ఎక్కువగా ఉన్నాయి. రూ.1,37,571 కోట్ల ఆస్తులు సృష్టించాం. అప్పులు చూపించి గృహజ్యోతి పథకం నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి కాకుండా దిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో మహబూబ్‌నగర్‌లో వలసలు ఆగిపోయాయి. ఎన్ఆర్ఐలకు టికెట్లు అమ్ముకున్నది ఎవరో చెప్పాలి?. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని హామీలను అమలు చేయాలి. మేము స్వాగతిస్తాం.కోటిన్నర మంది మహిళల ఖాతాలో రూ.2,500 వేస్తారన్నారు. రూ.2,500 ఖాతాలో ఎప్పుడు వేస్తారో అని మహిళలు వేచి చూస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే స్వాగతిస్తామన్నారు. ఎన్‌కౌంటర్ పేరిట హత్యలు చేసింది ఎవరో చెప్పాలి. ఆనాడు చర్చల కోసం నక్సలైట్లను పిలిచి చంపింది ఎవరో చెప్పాలి. విద్యుత్ రంగం గురించి చాలా చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో పదేళ్ల పాలన గురించి శ్వేతపత్రం విడుదల చేశామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్యంలో భాగం

(మొదటిపేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. పాత ప్రభుత్వం ఎందుకు విఫలమైందో కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలన చేసి పని చేయాల్సి ఉంటుందని సూచించారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా కూనంనేని పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2020లో 17 రోజులు, 2023లో 11 రోజులు మాత్రమే సభ నడిచిందన్న ఆయన ఈ దఫా అసెంబ్లీని ఎక్కువ రోజులు నిర్వహించేలా చూడాలని సభను కోరారు. నిర్మాణాత్మకంగా సభలో సభ్యులు మాట్లాడాలని, వాటిలోనూ సభ్యుల మాటలు ఆరోగ్యదాయకంగా ఉండాలని కూనంనేని ఆశించారు. వ్యక్తిగత దూషణకు వెళ్లకుండా సభను పక్కదారి పట్టించకుండా మాట్లాడాలని కోరారు. అప్పుడే ప్రజా సమస్యలకు పెద్ద పీఠ వేయొచ్చని తన భావాన్ని వ్యక్తపరిచారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారని, జలయజ్ఞానికి నిధులు వాటంతట అవే సమకూరాయని తెలిపారు. హామీలు నెరవేర్చేందుకు డబ్బు ఇబ్బంది కాదని, కేంద్రం నుంచి రాష్ట్రానికి చాలా నిధులు రావాల్సి ఉందని' అన్నారు. దశాబ్ద కాలంపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి చాలా కారణాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్లే బీఆర్ఎస్ ఓటమి పాలయ్యిందని అన్నారు. ఉద్యమ పార్టీగా వచ్చిన భారత రాష్ట్ర సమితి ప్రజా స్వేచ్ఛను హరించిందని కూనంనేని విమర్శించారు. భవిష్యత్తు కూడా ఇలాగే ఉండాలన్నారు. సభలో వ్యక్తిగత దూషణలు ఉండకుండా చూడాలి.. మార్షల్ కి పని చెప్పకుండా పని చేద్దామని కూనంనేని తెలిపారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనే భావన కలిగేలా కేటీఆర్ మాట్లాడారని ఆయన పేర్కొన్నారు. ఇది మంచిది కాదు అని తన ఉద్దేశమన్నారు. తక్కువ రోజులు కాకుండా.. ఎక్కువ రోజులు సభ జరపండి.. ఆరు గ్యారంటీల అమలు చేయండని తెలిపారు. వైఎస్ చాలా హామీలు ఇచ్చి.. అమలు చేశారని కూనంనేని సాంబశివరావు తెలిపారు. మీరు కూడా అలాగే ఇచ్చిన హామీలు అమలు చేయండని పేర్కొన్నారు. కమిట్ మెంట్ తో ప్లానింగ్ ఇచ్చిన హామీలు అమలు చేయండని అన్నారు. లక్ష కోట్లతో ప్రాజెక్టు కడితే.. 10 వేల కోట్లే ఉపయోగంలోకి వస్తున్నాయని తెలిపారు. మిగిలినవి ఎటు వెళ్తున్నాయో అర్థం కాలేదు.. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం అలా కాకుండా చూడాలని తెలిపారు. మీ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదు అంటున్నారు.. ఇది మంచి పద్ధతి కాదు.. మళ్ళీ కొనడం మొదలు పెడతారా అని ప్రశ్నించారు. ఇలాంటి అతి ఉత్సాహం మాటలుపనికి రాదని అన్నారు. ప్రజల ఆలోచన పక్కదారి పెట్టె అంశం గత పదేళ్ళలో చేశారని కూనంనేని ఆరోపించారు. కొనుగోలు.. అమ్మకాలు చాలా చూశాం.. అమ్ముడు పోయిన వాళ్ళు ఒక్కడు కూడా అసెంబ్లీకి రాలేదని విమర్శించారు. ప్రజలు గమనిస్తున్నారు.. ఎమ్మెల్యేల కొనుగోలు చేసి తప్పు చేసింది టీఆర్ఎస్సేనన్నారు. దాంతో నెగిటివ్ వచ్చింది.. స్వేచ్ఛ లేకుండా పోయిందని తెలిపారు. ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చి.. 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎంత మంది ఎన్ని రోజులు హౌస్ అరెస్ట్ అయ్యారో లెక్క బయట పెట్టండని తెలిపారు.

# వాడీవేడీగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పూసినట్టుగా చరిత్రను చెరిపేయలేమన్నారు. వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయన్నారు. తెలంగాణకు కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. తెలంగాణ తల్లి సంకెళ్లను తెంచిన కొడుకు కేసీఆర్ అంటూ అభిప్రాయపడ్డారు. గవర్నర్ చెప్పినట్టు మార్పు మొదలైంది నిర్బంధం పోయిందన్నారని వారి అన్నట్టుగానే 2014 జూన్ రెండు నాడే నిర్బంధం పోయిందని గుర్తు చేశారు. శ్రీ శ్రీ చెప్పినట్టు బానిసకొక బానిసకొక బానిస అన్నట్టు తెలంగాణను పీడించిన వాళ్లు పోయినా వారిని తలుచుకునే వాళ్లు మాత్రం ఇక్కడే ఉన్నారని ఎద్దేవా చేశారు. తాము 39 మంది, వాళ్లు 65 మంది ఉన్నారని మిడిసి పడుతున్నారని ఇది మంచిది కాదన్నారు. వాళ్లకు తమకు మధ్య తేడా 1.85 ఓటు మాత్రమే అన్నారు. దీనికే ఈ మాత్రం మిడిసిపాటు వద్దని చెప్పారు. కేటీఆర్‌కు కౌంటర్‌గా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొంతమంది ఎన్నారైలకు ప్రజాస్వామ్య స్ఫూర్తి అర్థం అవగాహన కాదు అని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో 49కి సున్నా విలువ ఉంటుందని... 51 శాతానికి 100 శాతం వాల్యూ ఉంటుందని అభిప్రాయపడ్డారు. 51 శాతం ఉన్న వాళ్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని... 49 శాతం ఉన్న వాళ్లు ప్రతిపక్షంగా కూర్చొని ప్రభుత్వం చేసే నిర్ణయాలను సహేతుకంగా విశ్లేషించి సలహాలు సూచనలు ఇస్తారు. ప్రభుత్వం పెడచెవిన పెడితే నిరసనలు చేపడతారు. అవసరమైతే అమరణ దీక్షలు చేస్తారు. ఆ స్పిరిట్‌ను తీసుకోకుండా వాళ్లు 65 మంది ఉన్నారు... మేము 39 మంది ఉన్నాం మేం పోడియంలోకి వచ్చి కుస్తీలు వచ్చిన కొట్లాడతామంటే ఇక్కడ కుదరదు అన్నారు. ఇలాంటి భాష వాళ్ల గౌరవానికి సభను నడిపించడానికి బాగోదన్నారు. గత పాలనలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా కేసీఆర్‌కు అవకాశం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ. సింగిల్ విండో డైరెక్టర్‌గా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఓడిపోయింది కేసీఆర్. గత పాలనలో ఎంపీగా గెలిపించిందే కాంగ్రెస్ పార్టీ, షిప్పింగ్ మినిస్టీ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఆ తర్వాత కేసీఆర్‌కు కార్మిక శాఖ మంత్రిగా చేసింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన హరీష్‌ను ఎమ్మెల్యే కాకుండానే మంత్రి పదవి ఇచ్చి తర్వాత ఎమ్మెల్యేగా గెలిపించిందని కాంగ్రెస్ పార్టీ అన్నారు. పోతిరెడ్డి పాడు విషయంలో కొట్లాడింది పీజేఆర్ మాత్రమే అన్నారు. సొంత పార్టీ ప్రభుత్వం ఉన్నా తెలంగాణ ప్రజల హక్కుల కోసం పీ జనార్దన్ రెడ్డి పోరాడారు. ఇక్కడ ఉన్న వాళ్లు ఎవరూ మాట్లాడలేదన్నారు. కేసీఆర్ గురువు చంద్రబాబు పార్టీతో పొత్తు పెట్టుకొని కేటీఆర్ గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారని ఎత్తిపొడిచారు. చీమలు పెట్టినపుట్టలో పాములు దూరినట్టు కేకే మహేందర్‌రెడ్డి పార్టీని బలోపేతం చేస్తే అక్కడకు ఎన్ఆర్ఐ కోటాలో ఇక్కడకు వచ్చి టికెట్ తీసుకొని కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారు. మహేందర్ రెడ్డికి అన్యాయం చేశారని అన్నారు. గతం గురించి చర్చించాలనే ఆలోచన ఉంటే ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసుకొని 2014 జూన్ 2 కంటే ముందు అంశాలపై సమగ్రంగా చర్చిద్దామన్నారు. ఇప్పుడు తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత పరిస్థితులపై చర్చిస్తున్నామని దానికే కట్టుబడాలని సూచించారు. గవర్నర్ ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఉందని అంటున్నారు. మంత్రివర్గం ఆమోదం చేసిన తర్వాత ఇచ్చిన స్క్రిప్టునే చదువుతారని అందరికీ తెలిసిందే. గతంలో పాలనలో కీలక పాత్ర పోషించిన వారు కూడా ఇలా విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. 9 ఏళ్ల పాటు జరిగిన ఆర్థిక విధ్వంసంపై చర్చిద్దామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కలిసి రావాలంటే చర్చలో పాల్గొనాలని సూచించారు. అంతేకానీ పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవు అన్నారు. ఎప్పటి నుంచో ఈ శాపనార్థాలు చూస్తున్నామన్నారు. పాలక పక్షంగా విజన్ డాక్యుమెంట్‌ను సభలో పెట్టామని... దానిపై సలహాలు సూచనలు ఇవ్వాలని హితవుపలికారు.

# అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమోట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా చేపట్టిన మోదీ గ్యారెంటీ వెహికల్ దేశంలోని ప్రతి ప్రాంతానికి చేరాలని తాము కృతనిశ్చయంతో ఉన్నట్టు ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. కేవలం నెల రోజుల్లోనే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర వేలాది గ్రామాలు, 1,500 సిటీలకు చేరినట్టు తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ సాధనలో మన సిటీలు కీలక భూమిక పోషిస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం చాలాకాలం వరకూ కొన్ని పెద్ద సిటీలు మాత్రమే అభివృద్ధిని చూరగొన్నాయని, ఈరోజు టైర్-2, 3 సిటీలపై కూడా తాము దృష్టి సారించామని చెప్పారు. అమృత్ మిషన్ లేదా స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా చిన్న నగరాల్లో సైతం కనీస వసతులను మెరుగుపరుస్తున్నామని, నీటి సరఫరా, డ్రైనేజ్, మురుగునీరు సిస్టమ్, ట్రాఫిక్ సిస్టమ్, సీసీటీవీ నెట్‌వర్క్ నిరంతరంగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. స్వచ్ఛత, పబ్లిక్ టాయిలెట్లు, ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా సులభతర వాణిజ్యం సాధ్యమై జీవనవిధానం సులభతరమవుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం పేదలు, రైతులు, చిన్న వ్యాపారాలు, సమాజంలోని ఇతర వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. కాగా, శనివారంనాడు ఐదు రాష్ట్రాల్లో మోదీ ప్రారంభించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు, కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొ?న్నారు. నిర్దిష్ట కాలవ్యవధిలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులందరికీ చేరాలనే సంకల్పంతో వికసిత్ సంకల్ప్ యాత్రను కేంద్రం దేశవ్యాప్తంగా చేపడుతోంది.

# టిడిపి నేత ఇంటిపై దాడి వెనక కుట్ర

**విజయవాడ,డిసెంబర్16 :** ప్రసాదంపాడులో టీడీపీ నేత నరసయ్య ఇంటిపై దాడిలో కుట్ర కోణం బయటపడింది. దాడికి నిన్నటినుండి వైసీపీ నేతలు రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తోంది. నిన్న విస్తృతస్థాయి సమావేశం రోజున వైసీపీ నేతలు రెక్కీ నిర్వహించినట్లు టీడీపీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి సంబంధించిన సీసీ ఫుటేజ్ పోలీసులకు బాధితుడు నరసయ్య అందజేశారు. దీనిపై పటమట పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

**నెల్లూరు,డిసెంబర్16 :** అంగన్‌వాడీల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి డిమాండు చేశారు. అంగన్‌వాడీల ధర్నాకు మద్దతు తెలి పారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిం చాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఇంతా మల్లారెడ్డి, చెంబేటి పెంచలయ్య, నాటకరాని వెంకట్, బాలరవి తదితరులున్నారు. ఆందోళనకు అంగన్‌వాడీ సంఘం నాయకులు వై సుభాషిణి, కవిత, ఎల్వీ శేషమ్మ, అనిత నాయకత్వం వహించారు. దీక్షా శిబిరాన్ని సీపీఎం నాయకులు గోని దయాకరరావు, గండవరపు శేషయ్య సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

# మోడీ ఛరిష్మా ముందు కాంగ్రెస్ నిలవగలదా !

పార్లమెంట్ ఎన్నికలకు ఇక ఎంతో దూరం లేదు. ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రతిష్టాకమమైనవి. ఎందుకంటే ఉత్తరాదిలో కాంగ్రెస్ మెల్లగా ఊడ్చి పెట్టుకుని పోతోంది. మొన్నటికి మొన్న మూడు రాష్ట్రాల్లో ఓటమి పాలయ్యింది. ఈ ఫలితాల తరవాత ఇండియా కూటమిపై అనుమానాలు మొదలయ్యాయి. మరోవైపు ఈ ఫలితాలతో మోడీ మరోమారు తన విశ్వపాన్ని చూపారు. దేశంలో ఇప్పుడు మోడీని ఢీకొనడమెలా అన్న సందిగ్ధంలో విపక్షాలు తప్పటడుగులు వేస్తున్నాయి. సంస్థాగత పటిష్ఠత, అపారమైన ఆర్థిక వనరులు, సైద్ధాంతిక స్పష్టత అనేవి ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించడంలో బీజేపీకి ఎనలేని స్థాయిలో తోడ్పడింది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉండడంతో పాటు పోలింగ్ బూత్ స్థాయిలో నిబద్ధుల యిన కార్యకర్తలు సైతం పెద్ద సంఖ్యలో ఉండడం బిజెపికి కలసి వస్తోంది. అదే ఇటీవలి మూడు రాష్ట్రాల్లో గెలుపునకు తోడ్పడింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నా స్వయంకృతం వల్ల పోగొట్టు కుంది. అయితే సంస్థాగతం గా బిజెపి బలంగా ఉండడం, మోడీ ఆకర్షణ కారణంగా కాంగ్రెస్‌కు పదేళ్లుగా గడ్డుపరిస్థితిని ఎదుర్కొం టోంది. ప్రధానంగా నాయకత్వ సమస్య కూడా కాంగ్రెస్‌ను కునరాలిల్ల చేస్తోంది. ఈ క్రమంలో రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఎలా ఢీకొంటారన్నదానికి స్పష్టత లేదు. కాంగ్రెస్‌లోనే అలాంటి ధైర్యం ఉన్న నేతలు లేరు. అలాగే ధైర్యంగా ముందుకు వెళ్లేలా పటిష్ట నాయకత్వం లేదు. పటిష్ట మైన కార్యకర్తల బలం ఉండడం, సామాజిక మాధ్యమాల ద్వారా ఓటర్లతో నిరంతర సంబంధాలను కలిగి ఉండడం బిజెపికి కలసి వస్తోంది. కార్యకర్తల బలిమితో సమాజంలోని అట్టడుగుస్థాయి ఓటర్లతో కూడా బీజేపీ పటిష్ఠ సంబంధాలను కలిగివుంది. బలమైన పునాది ఉన్నందువల్ల కొన్ని ప్రాంతీయ పార్టీలకు కూడా కార్యకర్తల బలం అపారంగా ఉండడం వల్లే ప్రజల్లో నిలదొక్కుకుని ఆయా రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగు తున్నాయి. ఇటీవలి కాలంలో కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం బలహీనపడడంతో అంతర్గత వివాదాల కారణం గా అనేకులు పార్టీని వీడారు. అలా గులాంనబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు బయటకు వచ్చారు. రాజస్థాన్‌లో గెహ్లోత్, పైలట్‌ల మధ్య అధికార కుమ్మలాటలను నివారించడంలో కాంగ్రెస్ అధిష్ఠానం వైఫల్యం కారణంగానే అక్కడ ఓటమి చెందింది. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘేల్, టిఎస్ సింగ్‌దేవ్‌ల మధ్య వివాదాలను పరిష్కరించడంలో కూడా కాంగ్రెస్ నాయకత్వం విఫలమయింది. అందుకు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించింది. అందుకే మూడు రాష్ట్రాల్లో గెలిచిన తరవాత బీజేపీలో మోదీ ఆరాధన మరింత పెరిగిపోయిం దనడంలో సందేహం లేదు. ఈ విజయాలు, నాయకత్వ పటిమనే బీజేపీని ప్రత్యర్థి పక్షాల కంటే భిన్నంగా నిలబెడుతున్నాయి. కొత్త ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి అధిష్ఠానవర్గం అధికార దర్పానికి తార్కాణం కావచ్చు. పాత నాయకులను పక్కన పెట్టడం, కొత్త నేతలకు అవకాశం కల్పించడంలో అనుసరిస్తున్న పద్ధతులు ఆమోదయోగ్యమైన ఫలితాలనిస్తున్నాయి. మరీ ముఖ్యంగా హిందూత్వ స్ఫూర్తిని చక్కగా ఉపయోగించుకోవడం జరుగుతోంది. యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ లాంటి సిఎలు బలంగా ఎదగడానికి విశేషంగా దోహదం చేశాయి. అంతేకాకుండా బీజేపీ తన నాయకత్వ శ్రేణుల్లో క్రమంగా తరం మార్పునకు సంసిద్ధమవుతున్న వైనానికి అవి నిదర్శనాలుగా కనిపిస్తున్నాయి. మహా శక్తిమంతమైన బీజేపీ ఎన్నికల యంత్రాంగాన్ని నిలువరించి నిలబడం కూడా కాంగ్రెస్‌కు కష్టమే. ఎన్నికలలో పై చేయి సాధించడమనేది కాంగ్రెస్‌కు అసాధ్యంగా ఉన్నది. బీజేపీకి దీటుగా సొంత సమాంతర ఎన్నికల నిర్వహణ వ్యవస్థ లేకపోవడమేనని చెప్పి తీరాలి.

ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో క్షేత్ర స్థాయిలో ప్రజలను సమీకరించడంలో బీజేపీ శక్తిసామర్థ్యాలు కాంగ్రెస్‌కు అంతుచిక్కకుండా ఉన్నాయి. ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నులు పూర్తిగా భిన్నమైనవి. ప్రచారఘట్టం తుదిదశలో పార్టీ జాతీయనాయకుల సభలతో ఓటర్లను ఆకట్టుకునే రోజులు గతించాయి. ఓటర్లతో ఆన్‌లైన్ ద్వారాగానీ, వాట్సాప్ గ్రూపుల ద్వారాగానీ లేదా విలక్షణ పంథాను అలవర్చుకోవడం ద్వారా బంధాలను పటిష్టం చేసుకుంది. ఇప్పుడు ఎన్నికల వ్యవహారాలలో బిజెపి పటిష్టమైన విధానాన్ని పద్ధతిని కలిగివుంది. ప్రధాని మోదీ, పోలింగ్ బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తలతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించ గలుగుతున్నారు. కార్యకర్తలతో నిరంతర సంస్థాగత సంబంధాలను నెరపడమెలాగో కాంగ్రెస్ నేర్చుకోవలసి ఉంది.

దశాబ్ద కాలంగా మోదీ ప్రజాకర్షణ శక్తి బీజేపీకి ఒక స్పష్టమైన, సుస్థిరమైన అనుకూలతను నెల కొల్పింది. ఇందిరాగాంధీ అనంతరం అఖిల భారత స్థాయిలో తిరుగులేని నేతగా వెలుగొందుతూ తన వ్యక్తిగత ప్రభావంతో రాష్ట్రాల ఎన్నికలలో సొంత పార్టీకి గణనీయమైన విజయాలను సాధించిపెడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీయే. ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో ఆయనకు లభ్యమవుతున్న ప్రజాదరణ అనూహ్యం.మోదీ మాటను ప్రజలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారు. ఇచ్చిన హామీలను ఆయన తప్పక నెరవేరుస్తారని గట్టిగా నమ్ముతున్నారు. ఈ కారణంగానే ఓటర్లు ఆయన పార్టీని ప్రతీ ఎన్నికలలోనూ బలపరుస్తున్నారు.

బీజేపీ ప్రభుత్వాలపై, ముఖ్యంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలపై స్థానికంగా ఉన్న వ్యతిరేకతను అధిగమించేందుకు మోదీ ప్రభావం అమితంగా దోహదం చేస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎలా ఎదుర్కొంటుందన్నది ముఖ్యం. నాయకత్వం పటిష్టంగా లేకపోవడం, పటిష్ట కార్యకర్తల బలం లేకపోవడం వంటివన్నీ లోపాలే. వీటిని అధిగమించి ముందుకు సాగితేనే కాంగ్రెస్ ముందుకు రాగలదు. కేవలం మోడీని తిడుతూ పోతే ఎన్నికల్లో విజయం దక్కదని కాంగ్రెస్, తదితర పార్టీలు గుర్తించాలి.

# అధికార పార్టీని అస్థిర పరచే కుట్రలు

- ముంచుకొస్తున్న స్థానిక ఎన్నికలు
- అధికారం కోసం పార్టీ మారేందుకు రెడీగా నేతలు



**హైదరాబాద్,డిసెంబర్16 :** అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్రలోకి చేరిన బీఆర్ఎస్‌కు క్యాడర్‌ను కాపాడుకోవడం ఇప్పుడు అసలైన సవాల్ కానుంది. అధికార పార్టీలో ఉండేందుకు ఆనాడు అన్ని పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరిపోయారు. అధికార పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్న నేతలు విపక్షంలో ఇమడలేక పోతున్నారు. ఇప్పుడు అధికారం పోవడంతో వారంతా పార్టీని నమ్ముకుని ఉండటం కూడా కష్టమనే చెప్పాలి. అధికారం పోగానే ఉన్న పార్టీలో ఖచ్చితంగా ఉంటారని అనుకోవడానికి, చెప్పడానికి లేదు. ఎందుకంటే గతంలో బీఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల వారిని ఎలా చేర్చుకుందో తెలుసు. ఎలా పార్టీలు మారాలో నేర్పింది. తాము ప్రయోగించిన ప్రయోజం ఇప్పుడు తమకే ఎదురుదెబ్బ కొట్టబోతోంది. బొటాబొటీ మెజార్టీతో ప్రభుత్వాన్ని నడపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న హెచ్చరికలు అప్పుడే వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు మారితే ఆటోమేటిక్ గా సగం క్యాడరైనా మారుతుంది. అదీ అధికార పార్టీలోకి అంటే ఇక చెప్పాల్సిన పని లేదు. ఎలా చూసినా.. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు వలసల ముప్పును చాలా ఎక్కువగానే ఎదుర్కొంటోంది. భారత రాష్ట్ర సమితి పార్టీలో అన్ని స్థాయిల్లో నేతలు ఫిరాయింపుల ద్వారా వచ్చిన వారే. ముఖ్యంగా తిరుగులేని అధికారం ఉంటుందని ఎంతో కొంత వెనకేసుకోవచ్చని ఆ పార్టీలో చేరిన వారే. బీఆర్ఎస్ నుంచి భారీ ఎత్తున వలసలు ఉండబోతున్నాయని ఇప్పటికే సంకేతాలు వస్తున్నాయి. గ్రామ స్థాయి నుంచి ఎమ్మెల్యేల వరకూ ఈ వలసలు ఉండే ఉంటాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పటికే మున్సిపాలిటీల్లో వలసల ప్రభావం కనిపిస్తోంది. పదవీ కాలం ఏడాది కూడా లేకపోయినా... కాంగ్రెస్‌లో చేరి ఆ పదవుల్ని కాపాడు కోవడమో..లేదా కొత్తగా పొందడమో చేయాలన్న ఆలోచన చేస్తున్నారు. అధికార బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటూ గులాబీ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు సంధిస్తున్నారు. కౌన్సిలర్ల బలాబలాల సమీకరణలో తేడాలు రావడంతో అవిశ్వాస పక్రియ పెరిగిపోతోంది. దీనికి కారణం ప్రభుత్వం మారడమేనని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్ రాజకీయ పునరేకీరణ పేరుతో అన్ని పార్టీల నేతల్ని పార్టీలో చేర్చుకున్నారు. వారు పార్టీకి అవసరమా కాదా అన్నది చూసుకోలేదు. ఇతర పార్టీలకు నేతలు ఉండకూడదన్న దుర్బుద్ధితో రాజకీయం చేశారు. కానీ ఇప్పుడు అదే ఎదురుతిరుగబోతుందన్న అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్ లో చేరిన లీడర్లలో అత్యధిక మంది కాంగ్రెస్ క్యాడరే. వీరెవరూ స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరలేదు. అధికార పార్టీలో ఉంటే పదవులు వస్తాయన్న ఉద్దేశంతో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వచ్చేస్తున్నాయి. అదే సమయంలో ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు.. ఇతర పనుల విషయంలో అధికార పార్టీ అండ కావాలి. అందుకే మెల్లగా కాంగ్రెస్ నేతలకు దగ్గరవుతున్నారు. జనవరి నుంచే వరుసగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు, తదుపరి సహకార ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు రానున్నాయి. బీఆరెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో రెండుసార్లు పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. ఆ సందర్భంగా గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ స్థాయి నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లను, మాజీ ప్రజాప్రతినిధులను పెద్ద సంఖ్యలో బీఆరెస్‌లోకి చేర్చుకున్నారు. గ్రామాల్లో పనులు కావాలంటే ప్రభుత్వ పార్టీలో చేరాలన్న సాకుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బీఆరెస్‌లోకి అప్పట్లో వలసల పర్వం సాగించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున అదే వలసల విధానం బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లోకి తిరిగి పెద్ద సంఖ్యలో వలసలకు తెరలేచే అవకాశాలు ఉన్నాయి. రాజకీయాల్లో ఇప్పుడు ఉన్నదల్లా ఆర్థిక ప్రయోజనాలు. ఏ పార్టీలో ఉంటే ఎంత ఉపయోగమో చూస్తారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# వనజ, వానరము..మధ్యలో మధు!



అదొక ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల. ఐదవ తరగతి గదిలో తెలుగు మాష్టారు 'తల్లిప్రేమ' అనే పాఠాన్ని పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వివరిస్తున్నాడు. అతనికి పాఠాలను కథల రూపంలో చెప్పడం అలవాటు. ఈమధ్య వార్తాపత్రికలో చదివిన వార్తను ఒక కథ రూపంలో చెప్పసాగాడు. విద్యార్థులు పాఠంలో లీనమై వింటున్నారు. "ఒక పల్లెటూర్లో రామయ్య అనే రైతు ఉండే వాడు. ఒకరోజు దొడ్డిలో అతని ఆవు ఈనింది. చక్కని దూడ పుట్టింది. కాని అది ఏదో అనారోగ్యంతో బాధపడుతున్నట్టు గమనించాడు రామయ్య. దూడ లేచి నిలబడ్డం లేదు. పక్క మండలంలో ఉన్న పశువుల డాక్టరుకు దానిని చూపించాలనుకున్నాడు. ఒక ఆటోలో దూడను తీసుకొని బయలుదేరాడు. ఆవు ప్రాణం తల్లడిల్లుతోంది. తన బిడ్డను తీసుకు వెళ్తూండడం చూసి ఆటో వెనుకాలే పరుగు తీసింది. రామయ్య గమనించలేదు. పశువుల వైద్యశాలకు వెళ్లేసరికి వారి వెనుకాలే ఆవు రావడం రామయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం ఆవు తన బిడ్డకోసం పరుగెత్తుకు రావడం ఊహించ లేదు. చాలా తప్పు చేసానని బాధ పడుతూ.. దూడను ఆవు ముందర దించాడు. ఆవు సంబరంగా దూడను ముద్దాడుతూ.. ఒళ్ళంతా నాలుకతో నిమిరింది. దూడ ఒళ్ళు విరుచుకొని ఆవు పాలను తాగసాగింది. ఆవు తన్మయత్వం చూసి రామయ్య సంబరపడ్డాడు. తన తొందరపాటు తననానికి పశ్చాత్తాప పడ్డాడు. చూశారా పిల్లలూ.. జంతువులకు గూడా తల్లిప్రేమ ఉంటుంది" అనగానే పిల్లల కళ్ళల్లో వెలుగులు నిండాయి. ఒకసారి తన చేతి గడియారంలో సమయం చూసుకున్నాడు మాష్టారు. ఇంకా సమయం ఉండడం గమనించాడు. తరువాత పాఠం పేరు 'స్నేహం' దానికి ఉపోద్ఘాతంగా మరో కథ చెప్పాలనుకుని గొంతు సవరించుకున్నా డు. పిల్లలు చెవులు నిక్కించారు."పిల్లలూ.. జంతువులకు కూడా స్నేహం గొప్పతనం తెలుసు. అవి తోటి జంతువులతో స్నేహం చేసినా.. మనుషులతో చేసినా స్నేహానికి విలువ నిస్తాయి" అంటూ కథ ఆరంభించబోయాడు. ఇంతలో ఒక వానరం వరండా గుండా పరుగెత్తడం చూసి పిల్లలంతా 'కోతీ!.. కోతీ!' అంటూ అరవసాగారు. మాష్టారు తాను చెప్పాలనుకున్న కథకు కథావస్తువు దొరికిందని సంతోషించాడు. పిల్లలను అల్లరి చేయవద్దన్నట్టుగా చేతితో సూచిస్తూ.. "పిల్లలూ.. దానిని 'కోతి' అనకూడదు. 'వానరము' అనాలి" అనగానే విద్యార్థులంతా మాష్టారు వంక విస్మయంగా చూసారు. మాష్టారు చిరునవ్వు నవ్వుతూ.. అవునన్నట్టుగా తలూపాడు. "వానర ము ఆంజనేయుని స్వరూపము. శ్రీరామచంద్ర ప్రభువును తన గుండెల్లో దాచుకున్న స్నేహమూర్తి. అంటూ వానర సైన్యము సముద్రంలో వారధి కట్టి, సీతమ్మ తల్లిని. శ్రీరామచంద్రున్ని కలపడానికై శ్రమించిన విధానాన్ని, వివరించాడు. వానరము స్నేహానికి అత్యంత ప్రాధాన్యతనిస్తాయి" అని చెబుతుండగా బడిగంట మ్రోగింది. మాష్టారు మాటలు వనజ మదిలో నాటుకు పోయాయి. వానరముతో ఎలాగైనా స్నేహం చేయాలని ఆలోచనలతో సతమతమవుతూ ఇంటికి దారి తీసింది. ఆమె వెనుకాలే మధు రావడం మాటలు కలిపింది. ఇద్దరూ మంచి స్నేహితులు. చదువులో పోటీ పడే వారు. వనజ చేతి వ్రాత ముత్యాల్లాగా ఉండడం మధు నేర్చుకోవాలనే తపన.. మధు వద్ద లెక్కలు నేర్చుకోవాలనే వనజ ఆరాటంతో.. వారి స్నేహం మరింత బలపడింది. ఆమరునాడు ఉదయం వనజ పుస్తకాలతో బాటు వానరము కోసం ఒక అరటిపండు సంచిలో సర్దుకుంది. దారిలో ఒక చెట్టు మీద వానరము కనబడింది. దాని నుదుట నామం ఉండడం అది నిన్నటి వానరమే అని సులభంగా గుర్తించింది. సంచిలో నుండి అరటి పండు తీస్తుండగా మధు చూసి తనకే ఇస్తుందని సంబరపడ్డాడు. కాని వనజ 'నామాల సామీ.. రా.. రా.." అని పిలుస్తూ.. అరటిపండు చూపించింది. వానరముచెట్టు దూకి గంతులు వేస్తూ వచ్చి వనజ చేతిలోని అరటి పండు తీసుకుని తిరిగి చెట్టుపైకి వెళ్ళింది. మధు ముఖం చిన్నబుచ్చుకున్నాడు. మరో పండు లేక పోవడం సారీ చెప్పింది వనజ.వానరము ప్రతీరోజు వనజ కోసం ఎదురి చూడ్డం.. వనజ ఇచ్చిన అరటిపండు లేదా కొబ్బరి చిప్ప తీసుకోవడం.. వారి మైత్రి బలపడసాగింది. 'ముందు వచ్చిన చెవుల కంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడి' అన్నట్టు తన స్నేహాన్ని పక్కన పెడుతుందని గుర్రుమని చూసేవాడు మధు.ఒకరోజు వనజ ఇచ్చిన అరటిపండు వానరము బుగ్గన పెట్టడం.. ముద్దుగా దానినే పరధ్యానంగా చూస్తోంది వనజ. ఇంతలో వెనుకాలే వచ్చిన ఒక దొంగ వనజ మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయాడు. వనజ గట్టిగా ఏడుస్తూ.. మధు వంక ఏడుస్తూ.. దీనంగా చూసింది. మధు బిక్కముఖమేసాడు.వనజ ఏడ్చుకుంటూనే బడికి దారి తీసింది. మైదానంలో తెలుగు మాష్టారు ఎదురయ్యాడు. విషయం ఆరా తీసాడు. వనజ జరిగింది చెబుతూ.. అది వాళ్ళ నాన్నమ్మ తన పుట్టినరోజున బహుమతిగా ఇచ్చిందని.. మరింత బిగ్గరగా ఏడువసాగింది. "మాష్టారూ.. వాని చేతిలో కత్తి ఉందని భయం, భయంగా చెప్పాడు మధు. ఇంతలో వానరము ఛెంగు, ఛెంగున వచ్చి వనజ చేతికి గొలుసు ఇచ్చింది. వనజ ముఖం ఆనందంతో వెలిగి పోయింది. వానరమును తన గుండె లకు హత్తుకుంది. వనజ, వానరము స్నేహం చూసి తన పాఠం ఫలించిందనుకు న్నాడు మాష్టారు. నేను కనీసం' దొంగా! దొంగా!' అని కూడా అరవలేదని సిగ్గుపడ్డాడు మధు.

**-చెన్నూరి సుదర్శన్.**
**హైదరాబాద్, 94405 58748**

# ప్రగతిభవన్ గడీలు బద్దలు కొట్టాం


**(మొదటిపేజీ తరువాయి)**

150 ఎకరాల్లో వరి వేశారని తెలిపారు. కేసీఆర్ ఫామ్‌హౌస్?లో పండిన వడ్లను క్వింటాల్‌కు రూ.4,250 చొప్పున అమ్ముకున్నారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం సభలో నిరసన తెలిపినందుకు ఇద్దరు సభ్యుల సభ్యత్వాన్నే రద్దు చేసిందని రేవంత్ గుర్తుచేశారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించామన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నా మని సభాముఖంగా రేవంత్ వివరించారు. అమరవీరుల కుటుంబీకులను ఎప్పుడైనా ప్రగతిభవన్‌లోకి పిలిపించుకున్నారా, ఉద్యమంలో బిడ్డలను కోల్పోయిన వారి కుటుంబాలను ఎప్పుడైనా ఆదుకున్నారా అని బీఆర్ఎస్ పార్టీపై ప్రశ్నల వర్షం కురిపించారు. తన కుటుంబంలోని కుమారుడు, కుమార్తె, బంధువులకు మాత్రం పదవులు ఇచ్చుకున్నారు కానీ తెలంగాణ రాష్ట్రం కోసం డీఎస్పీ ఉద్యోగం వదులుకున్న నళినికి ఏమీ న్యాయం చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. పదేళ్ల అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయలేదని విమర్శించారు. ధర్నాచౌక్ ఎత్తివేసి తెలంగాణ ప్రజలు ధర్నా చేసుకునే అవకాశం లేకుండా చేశారని రేవంత్ దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు తాము మళ్లీ ధర్నాచౌక్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. కావాలనుకుంటే ఇప్పుడు కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ధర్నాచౌక్‌లో ధర్నా చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు: రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కుటంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓటమి తర్వాతనైనా బీఆర్ ఎస్ పార్టీలో మార్పు వస్తుందని ఆశించాను కానీ వృథానేనని రేవంత్ పలికారు. ఇప్పుడైనా శాసనసభలో ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నా కానీ అలాజరగలేదు. ఇప్పుడు కూడా ఒక కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మా పార్టీ, మా ఇష్టం అనేది ప్రజాస్వామ్యంలో ఎక్కువకాలం చెల్లదని హితవు పలికారు.ప్రగతిభవన్ గడీలు బద్దలు కొట్టాక ప్రజలు భారీగా తరలివస్తున్నారని తెలిపారు. గతంలో ప్రగతిభవన్‌లోకి హెూంమంత్రికి కూడా ప్రవేశం ఉండలేని పరిస్థితి నెలకొందని వివరించారు. హెూంమంత్రిని ఒక హెూంగార్డు అడ్డుకుని వెనక్కి పంపించారని, ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న సైతం ప్రగతిభవన్ ముందు గంటల కొద్దీ నిలబడ్డారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రజాభవన్‌కు ప్రజలు వచ్చి విజ్ఞప్తులు ఇస్తుంటే బీఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి వరకు సీఎంను కలవాలంటే మంత్రులకు కూడా అవకాశం లేదని, ఇప్పుడు ఎవరు వచ్చినా, ప్రజల సమస్యలు వినేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఇచ్చిన హామీలను నెరవేర్చారు. జలయజ్ఞానికి నిధులు వాటంతట అవే సమకూరాయని కూనంనేని తెలిపారు. హామీలు నెరవేర్చడానికి డబ్బు ఇబ్బంది కాదని, కేంద్రం నుంచి రాష్ట్రానికి చాలా నిధులు రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే 2 హామీలు నెరవేర్చారు. ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నామన్నారు. ఓడిపోవడం అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమన్న కూనంనేని, ఈ ప్రభుత్వం ఎన్నిరోజులు ఉంటుందో చూస్తామనడం మంచిదికాదని అన్నారు. కొత్త ప్రభుత్వానికి అందరూ సహకరించాలని కోర్షారు. పాత ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయిందో కాంగ్రెస్ చెక్ చేసుకొని పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ ఓడిపోడానికి చాలా కారణాలు ఉన్నాయని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్లే ఆ పార్టీ ఓడిపోయిందని తెలిపారు. ఉద్యమ పార్టీగా వచ్చిన బీఆర్ఎస్ స్వేచ్ఛను హరించిందని కూనంనేని పలికారు. మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తే ప్రభుత్వానికి సహకరిస్తామని అక్బరుద్దీన్ అన్నారు. అప్పట్లో ముస్లింల అభివృద్ధికి కృషి చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డికి మద్దతు ఇచ్చామని గుర్తుకు చేశారు. పోటీ పరీక్షల్లో ఉర్దూ భాషను పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ముస్లింలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉర్దూ ప్రస్తావన లేదన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని గెలిచిన పార్టీ, ప్రతిపక్ష పార్టీలు ప్రజల కోసం పనిచేయాలని తెలిపారు. పాతబస్తీలో అభివృద్ధికి సీఎం సమీక్ష చేయాలని కోరారు. గవర్నర్ ప్రసంగం మొత్తం కాంగ్రెస్ హామీల గురించే చదివారని మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోకు చట్టబద్ధం లేకుంటే దానికి విలువ ఉండదని తెలియజేశారు. చాలా హామీలు ఇచ్చారని కానీ ఆరు హామీల గురించే మాట్లాడుతున్నారని తెలియజేశారు. ప్రజావాణి పేరిట పబ్లిసిటీ చేస్తే బీజేపీ సహించదని అన్నారు. ప్రతిరోజు ప్రజావాణి ఉంటుందని చెప్పి ఇప్పుడు వారంలో రెండు రోజులే అని అంటున్నారని ప్రశ్నించారు. అప్పులను చూపించి హామీలు అమలు చేయకుండా ఉంటే సహించేది లేదన్నారు. హామీలు ఎలా అమలు చేస్తారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రజల కోసం అప్పులు చేశామని కేటీఆర్ తెలిపారు. 24 గంటల కరెంట్ కోసం అప్పులు చేశామని కేంద్రంపై పోరాడటానికి కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని అన్నారు. ప్యానల్ స్పీకర్ల పేర్లను ప్రకటించిన సభాపతి ప్రసాద్ కుమార్‌ప్యానల్ స్పీకర్లుగా రేవూరి ప్రకాష్‌రెడ్డి, బాలూ నాయక్ పేర్లను సభాపతి ప్రసాద్ కుమార్ ప్రకటించారు.? ప్యానల్ స్పీకర్లుగా కౌసర్ మొయియుద్దీన్, కూనంనేని సాంబశివరావు పేర్లను సభాపతి ప్రసాద్ కుమార్ ప్రకటించారు.మా పాలనలో అప్పులు గురించే చెప్తున్నారని మేము సృష్టించిన ఆస్తుల గురించి చెప్పట్లేదని కేటీఆర్ అన్నారు. ఒక్క సంవత్సరం కూడా క్రాప్ హాలీడే ఇవ్వని ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఎన్‌కౌంటర్ పేరిట హత్యలు చేసింది ఎవరో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఆనాడు చర్చల కోసం నక్సలైట్లను పిలిచి చంపింది ఎవరో చెప్పాలని అన్నారు. విద్యుత్ రంగం గురించి చాలా చెప్పారని పదేళ్ల పాలన గురించి శ్వేతపత్రం విడుదల చేశామని తెలిపారు.

# తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

### పెరుగుతున్న చలితీవ్రత



**వరంగల్,డిసెంబర్16 :** తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. చలి విపరీతంగా పెరుగుతోంది. పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. తాజాగా తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. రాగల రెండు, మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వారు అంచనా వేశారు. ఈ రోజు కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దీని కారణంగా రెండ్రోజులు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఎలాంటి వాతావరణ హెచ్చరికలను జారీ చేయలేదు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 27 డిగ్రీలు, 15 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో తూర్పు, ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 27.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 14.7 డిగ్రీలుగా నమోదైంది. 72 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. రుతి బంగాళాఖాతం, దానిని ఆనుకొని ఉన్న భూమధ్య రేఖా ప్రాంతంలోని హిందూ మహాసముద్రం మీద ఒక ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య లేదా తూర్పు గాలులు వీయనున్నట్లు తెలిపారు. దక్షిణ కోస్తా ఆంధ్రలో నేడు రేపు, తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. ఎల్లుండి తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని.. ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో రేపు వాతావరణం పొడిగా ఉండగా.. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు.

prajamantalau daily pages (17-12)_times of varha main (13-2).qxd 12/17/2023 3:22 AM Page 4



## పూర్వ ప్రాథమిక విద్య ద్వారానే పిల్లల్లో మానసిక అభివృద్ధి

**ఐసిడిఎస్ రూరల్ సూపర్వైజర్ లావణ్య**



**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** పూర్వ ప్రాథమిక విద్యా ద్వారానే పిల్లల్లో సృజనాత్మకత, మానసిక అభివృద్ధి కలుగుతుందని ఐసిడిఎస్ జగిత్యాల రూరల్ సూపర్వైజర్ లావణ్య అన్నారు. జగిత్యాల మండలం మోరపెల్లి అంగన్వాడి కేంద్రం-2 లో శనివారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ.... మూడు సంవత్సరాలు దాటిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారాన్ని అందించడంతోపాటు ఆటపాటల విద్యను నేర్పించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా పిల్లల్లో మానసిక వికాసంతో పాటు సృజనాత్మకత, ఇతర నైపుణ్యాలు అలవడతాయని తెలిపారు. 6 సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపి అక్కడ నిర్వహించే ప్రీస్కూల్ విద్యను నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంకోజు పద్మా రాణి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిభిరం సక్సెస్



**936 మందికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు**

**సికింద్రాబాద్ డిసెంబర్ 16 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సహకారంతో సైదాబాద్ సరస్వతీనగర్ లోని సరస్వతీ శిశుమందిర్ స్కూల్ లో జనహిత సేవా ట్రస్ట్ శనివారం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించింది. సిటీకి చెందిన అపోలో,యశోదా,వాసన్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్లు 936 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, బ్లడ్ ప్రెషర్, హిమాగ్లోబిన్, ఈసీజీ, 2డీఎకో లాంటి వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. హైదరాబాద్ లయన్స్ క్లబ్ షెపర్డ్ సహకారంతో నిర్వహించిన క్యాంపును స్థానిక కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చామర్తి ఉమామహేశ్వర్ రావు, విద్వాన్ రెడ్డి లు గెస్ట్ లుగా హాజరయ్యారు. డెంటల్, జనరల్ ఫిజిషియన్, ఆప్తామాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్ డాక్టర్లు. లయన్స్ క్లబ్, జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కల్పించాలి

**అదనపు కలెక్టర్ కే. వెంకటేశ్వర్లు**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజామంటలు):** జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో వికాస్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురించి జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... భారత దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 సంక్షేమ పథకాలు ఆయుష్మాన్ భారత్,పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, దీన్ దయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం పోషన్ అభియాన్, హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్, గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ జన్ ధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా పథకం, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం ప్రణామం, నానో ఎరువులు లాంటి అనేక సంక్షేమ పథకాల గురించి గ్రామ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా ఏర్పాటుచేసిన మూడు ఎల్ఈడి స్క్రీన్ ల వాహనాలను ఈ రోజు టేకుమట్ల మండలం సబ్బక్కపల్లి గ్రామంలో, మహాముత్తారం, చిట్యాల గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాలు ప్రతిరోజు ఉదయం ఒక గ్రామం సాయంత్రం మరొక గ్రామం చొప్పున రోజు రెండు గ్రామాలలో ప్రచారం కల్పిస్తూ జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామలలో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం. తిరుపతి, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డి.పి.ఓ. ఆశలత, మున్సిపల్ కమిషనర్ అనిల్, డి.ఏ.ఓ. విజయ భాస్కర్, డి.హెచ్.ఓ. సంజీవరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు ప్రతిష్ఠాపన ఉత్సవాలు



**కొడిమ్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం విశ్వక్సేన పూజ, అనంతరం ఆలయ గోపురం పైన శ్రీ సుదర్శన చక్ర ప్రతిష్ఠ ను నిర్వహించడం జరిగింది. ఇట్టి సుదర్శన చక్రమును గత మూడు రోజుల నుండి పత్రాదివాసం, పుష్పాదివాసం, పలాది వాసం, జలాదివాసం, తదుపరి ఈ రోజున ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించి ఆలయ గోపురంపైన భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన ఉ.వే. జగన్నాథం విష్ణు వర్ధనాచార్యులు బృందం, ఆలయ అర్చకులు నాగరాజు రమేశ్ అధ్వర్యంలో నిర్మాణ కమిటి, దాతలు, భక్తులు, ప్రజల సమక్షంలో ప్రతిష్టించడం జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమంలో దాతలు, నిర్మాణ కమిటీ, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో మహిళ మిస్సింగ్



**సికింద్రాబాద్ డిసెంబర్ 16 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో ఓ మహిళా మిస్సింగ్ అయిన ఘటన చోటు చేసుకుంది. చిలకలగూడ ఎస్.ఐ. పి.కిషోర్ కథనం ప్రకారం.... మెదక్ జిల్లా శివంపేట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన నిరుడి శ్రీనివాస్ యాక్సిడెంట్ గాయాలతో గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. తల్లి నిరుడి లక్ష్మీ (50) తో పాటు మరో కుమారుడు సతీష్ అతడికి సహాయకులుగా ఉన్నారు. ఈనెల 13న గాంధీ లోని వెయిటింగ్ హాల్ లో కూర్చున్న లక్ష్మీ ఎవరికి చెప్ప పెట్టకుండా, ఉన్నట్టుండి అదృశ్యమైంది. కొడుకు సతీష్ అన్ని చోట్ల వెతికినా తల్లి లక్ష్మీ ఆచూకీ లభించకపోవడంతో శనివారం చిలకలగూడ పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశాడు. ఫొటోలో కనిపిస్తున్న లక్ష్మీ జాడ తెలిసిన వారు తమను సంప్రదించాలని ఎస్.ఐ. కోరారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా సురుగు శ్రీనివాస్ మాదిగ




**కొడిమ్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా సురుగు శ్రీనివాస్ మాదిగ ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఇంచార్జి గంధమల నాగభూషణ్ అధ్యక్షతన జరిగిన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమావేశంలో ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా సురుగు శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధిగా బిరుదుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మోకినపల్లి సతీష్, ఉపాధ్యక్షులుగా తడగొండ విజయ్, మోతే సురేష్, జగార్ల నరేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురుగు శ్రీనివాస్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా మాదిగల, ఉపకులాల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో పోరాడుతూ సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణన్నదే అని అన్నారు. భవిషత్ లో మాదిగల పక్షాన నిలబడి మంద కృష్ణమాదిగ నాయకత్వంలో క్రియాశీలకంగా పని చేస్తా అని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, జిల్లా ఇంఛార్జి గంధమల నాగ భూషణ్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం మాదిగ, జగిత్యాల జిల్లా కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు.

# వికసిత్ భారత సంకల్పయాత్ర వర్చువల్ ప్రారంభం



**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** పట్టణంలోని స్థానిక మినీ స్టేడియంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 'వికసిత్ భారత సంకల్ప యాత్ర' కార్యక్రమాన్ని వర్చువల్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి. భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని తెలంగాణ ప్రజలకు చేరవేసేందుకు ఉద్దేశించిందే ఈ 'వికసిత్ భారత సంకల్ప యాత్ర' కార్యక్రమం. కేంద్ర పథకాల లబ్ధిదారులను ఈ సంకల్ప యాత్రలో భాగస్వాములు చేయడంతో పాటుగా అన్ని అర్హతలున్నా పథకాల లబ్ది పొందని వారికోసం రిజిస్ట్రేషన్ చేయించడం ఈ కార్యక్రమంలో భాగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, సుంకేట దశరథ్ రెడ్డి, బొద్దు పెద్ద గంగారం, జింబర్తి దివాకర్, మంచే రాజేష్, ముద్దం రాము, గాదాసు రాజేందర్, కొక్కిస సత్యం, జున్ను రాజేందర్, కొక్కుల గణేష్, కర్నే నరసింహారెడ్డి మరియు మహిళా మోర్చా నాయకురాలు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో డీజేఎఫ్ నియోజకవర్గ స్థాయి నూతన కార్యవర్గ కమిటీ నియామకం



**హుస్నాబాద్ డిసెంబర్ 15 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో డిజేఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్ కార్యదర్శి సూచనలతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. డీజేఎఫ్ హుస్నాబాద్ మండల అధ్యక్షులుగా పరకాల వంశీకృష్ణ , ప్రధాన కార్యదర్శిగా లావుడియా దేవేందర్ నాయక్ , ఉపాధ్యక్షులుగా గొర్ల విజయ్, గౌరవ సలహాదారు బి రమేష్ ,సంయుక్త కార్యదర్శి ములుగు సతీష్ ,మీడియా కన్వీనర్ ఖండే రమేష్, కో కన్వీనర్ కండెసంజీవ్, గాధ గొని అఖిల్, అరుణ్ కుమార్, కోశాధికారి డప్పు నరేష్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా వికాస్ గౌడ్, సొల్లు కార్తీక్, తిరుపతి, శేఖర్, బుచ్చయ్య, చక్రపాణి, సంజీవ్, కన్నె రమేష్, బి. రమేష్, శివ, కడారి బాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేస్తూ మానసాని కృష్ణారెడ్డిని ప్రెస్ అకాడమీ చైర్మన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల దృశ్య జర్నలిస్టుల సమస్యలు తీరాలన్న వారి హక్కులు సాధించాలన్న వారికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం రావాలన్నా అది డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తోనే సాధ్యమవుతుందని అందుకు జాతీయ అధ్యక్షులను రాష్ట్ర ప్రభుత్వంప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించాలని చిన్న పెద్ద పత్రికలను తేడాలు లేకుండా అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేసే వ్యక్తి మానసాని కృష్ణారెడ్డిని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించాలని కోరుకుంటున్నారు.

## చదువుతో పాటు ఆరోగ్యం కాపాడుకోవడమే ముఖ్యం



**డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి**

**బుగ్గారం డిసెంబర్ 16 (ప్రజామంటలు):** పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం కాపాడుకోవడం కూడా ముఖ్యం అని పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు యం. చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల అరుణ హాస్పిటల్, పిల్లల వైద్యులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల ఆరోగ్య రీత్యా ఎలాంటి ఆహారం అందించాలి, వారికి చదువులో ఎలా సహకరించాలో సవివరంగా తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్ఫూర్తి నింపే విధంగా చదువు ప్రాముఖ్యత దానికి ఎలా చదువాలి ఎలా కాల నిర్ణయపట్టిక వేసుకొని దాన్ని పాటించాలి. మీరు ఇప్పుడున్న సౌకర్యాలను ఉపయోగించుకొని టివికి, ఫోన్ లకు దూరంగా ఉంటే అద్భుతమైన భవిషత్తు మీదే అని విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. మీకు ఎప్పుడు ఆరోగ్య సమస్య తలెత్తిన మా దవఖానా లో ఉచితంగా వెల్గొండ విద్యార్థులు అందరికి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలకు ఏమైనా అవసరాలు ఉంటే నాకు తెలియచేస్తే వాటిని తీర్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తన అమూల్య సమయాన్ని పిల్లల కోసం కేటాయించినందుకు ధన్యవాదములు తెలిపారు. డాక్టర్ ను శాలువాతో సత్కరించారు. విద్యార్థుల అభివృద్ధికై మా ఉపాధ్యాయ బృందం అందరం కలిసి కృషిచేస్తామని మాపై నమ్మకం ఉంచి విద్యార్థులను ప్రతి రోజు పాఠశాలకు పంపాల్సిందింగా పిల్లల తల్లిదండ్రులను కోరారు. పాఠశాల పూర్వ విద్యార్థులు వికాస్ నరేష్, విద్యార్థులకు రూపాయలు 3000 విలువ చేసే విద్యార్థి డైరీ లను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో 40మంది పిల్లల తల్లిదండ్రులు, గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# "దొంగ మల్లన్న" జాతరకు సర్వం సిద్ధం

(రామ కిష్టయ్య సంగన భట్ల)





**ధర్మపురి డిసెంబర్ 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో వెలసిన మహిమాన్విత మల్లన్న స్వామి దేవాలయం వార్షిక జాతర ఉత్సవాలకు వేదిక కానుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి ఉత్తరాన 62 కిలో మీటర్ల దూరంలో, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి తూర్పున 12 కిలోమీటర్ల దూరాన మల్లన్న పేటలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ఉంది. ఈ దేవుడు గొల్ల కురుమల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి. శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించు కుంటే సకల బాధలు తొలగి, శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. దొంగ మల్లన్న, షష్ఠి మల్లన్నగా ప్రతిసిద్ధి చెందిన స్వామివారి ఉత్సవాలకు దేవాలయంలో సకల ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్వాంగ సుందర రూపు దాల్చింది. ప్రాచీన చారిత్రక నేపథ్యాన్ని సంతరించుకున్న మల్లిఖార్జునునికి మార్గశీర్ష మాసంలో నిర్వహించే దొంగ మల్లన్న దేవుని జాతర కార్యక్రమాలు ఏటా ఈ ఆలయంలో వైభవోపేతంగా జరుగుతాయి. ఆలయంలో ఏటా మార్గశిరమాస శుద్ధ పంచమి నాడు మల్లికార్జున స్వామి కళ్యాణం, దండి వారం, నాగవెల్లితో జాతర వైభవంగా ప్రారంభమవుతుంది. మార్గశిర కృష్ణ పక్ష త్రయోదశి చివరి రోజుతో షష్ఠి వారాల జాతర ముగింపు వేడుకలు జరుగుతాయి. దొంగ మల్లన్న ఆలయం కళ్యాణి చాణుక్య కళారీతిలి దర్పణం పడుతున్నది. ఇది ఈ ప్రాంతంలో మరెక్కడా లేని విధంగా రెండు అంతస్తుల ఆలయం. పొలవాస పాలకులు, కాకతీయ ప్రభువుల ఏలుబడిలో ఈ ప్రాంతం ఉండేదని, 15వ, 16వ శతాబ్దంలో స్థానిక వెలమ దొరల నిర్వహణలో, 18వ శతాబ్ద కాలం తర్వాత తమ్మిడిల నిర్వహణ లోనికి ఆలయం వెళ్ళినట్లు చెపుతారు. పొలవాస పాలకులచేత 11వ, లేదా 12వ శతాబ్దపు తొలి నాళ్ళలో నిర్మించబడి ఉంటుందని భావిస్తారు. అలాగే దశాబ్దాల క్రితం దొంగలు పొలాస పాలకులకు చెందిన కొన్ని ఆవులను అవహరించగా, దారిలో ఒకరు చూసి అవి రాజుకు చెందిన అవులు అని గుర్తించాడని, తాము దొరికి పోతామనే భయంతో దొంగలు మల్లికార్జునస్వామి విగ్రహం వద్దకు వెళ్ళి, తమను కాపాడితే స్వామివానికి గుడి కట్టిస్తామని మొక్కుకోగా, దయగల స్వామివారు అనుగ్రహించడంతో వారి మొక్కులు సఫలం అయినాయని, ఫలితంగా స్వామివారికి దొంగలు రాత్రికి రాత్రే గుడికట్టారని, అందుకే ఆలయానికి దొంగ మల్లన్నగా పేరు వచ్చిందని అర్చకులు చెపుతారు. ఈ ఏడు ప్రధానంగా డిసెంబర్ 17న ఆదివారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 18వ తేదీన సోమవారం మల్లన్న ప్రీతికరమైన దండివారం, 20వ తేదీన నాగపల్లి, ప్రత్యేకత (పెద్ద పట్నాలు), అగ్ని గుండాలు. ప్రతి ఆది, బుధవారాలు ప్రత్యేక పూజలు, పట్నాలు, జనవరి 10వరకు జాతర ఉత్సవాలు, జనవరి 11వ తేదీన ఉదయం 10గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, చండీ హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలలో ఉత్సవాలు ముగుస్తాయి. స్వామివారి ప్రీతికరమైన అని, బుధ వారాల్లో భక్తులతో రద్దీ పెరుగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమాలల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్వామివారికి పట్నాలు చేసి.. బోనాలు తీస్తారు. ప్రసాదం సమర్పించిన తర్వాత భక్తులు బోనాలు ఆరగిస్తారు. స్వామివారికి పలు మొక్కులు చెల్లించుకుంటారు. కుటుంబ సభ్యులు బోనాలు తీసి స్వామివారికి సమర్పించుకుంటారు. అలాగే మల్లన్న పట్నాలు వేయడం, కోరిన కోరికలు తీరితే ఎత్తు బెల్లం పంచి పెట్టడం, తలనీలాలు ఇవ్వడం, బియ్యం సమర్పించడం వంటివే కాకుండా గుండ చిలుక లో నూనె పోయడం, ఆలయ మండపంలో గంటలు కూడా కట్టడాలు, ఒగ్గుడోలు కళాకారులు , శివసత్తుల పూన కాలతో ప్రత్యేక పూజలు, సనాతన విశ్వాసాలు, ఆచార వ్యవ హారాలలో భాగంగా చేస్తారు. మల్లన్న ఆలయ ఈవో ఎం.విక్రమ్, ఫౌండర్ ట్రస్టీ కొండూరి శాంతయ్య, ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షుడు సిద్దంకి గంగారెడ్డి, సర్పంచ్ సిద్ధంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేర కిషోర్, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, అర్చకులు, ఒగ్గు పూజారులు వలసిన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి దొంగ మల్లన్న జాతరకు వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నది.

## గాంధీ ఆసుపత్రిలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ డిసెంబర్ 16 (ప్రజామంటలు ):** గాంధీ ఆసుపత్రిలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీని గుర్తించారు. చిలకలగూడ ఎస్.ఐ. పి.కిషోర్కథనం ప్రకారం...గాంధీ ఆసుపత్రి ఓపీ బ్లాక్ సమీపంలోని వెయిటింగ్ హాల్ వద్ద దాదాపు 65-70 ఏండ్ల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని ఆసుపత్రి సిబ్బంది చూసి, పోలీసులకు సమాచారం అందించారు. అయితే డెడ్ బాడీ వద్ద ఎలాంటి వివరాలు,ఆధారాలు లభించకపోవడంతో డెడ్ బాడీని గాంధీ మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్ల పట్టివేత



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలో శనివారం ఉదయం పోలీసు పెట్రోలింగ్లో భాగంగా యావపూర్ గ్రామ శివారులో మొగిలిపేట నుంచి వస్తున్న అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మరియు కోమటి కొండాపూర్ నుంచి ఇబ్రహీంపట్నం వస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి సంబంధిత మైనింగ్ అధికారులకు తదుపరి చర్యల నిమిత్తం రాయడం జరిగిందని ఎస్.ఐ. ఉమాసాగర్ తెలిపారు.

## మల్లన్నపేట మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి.



**గొల్లపల్లి డిసెంబర్ 16 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఈ నెల 18 తేదీ నుండి జరిగే శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జగిత్యాల డి.ఎస్.పి. వెంకటరమణ ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ.... జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా150 పోలీస్ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామంలోని ప్రధాన కూడలిలో, గుడి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు మరుగుదొడ్లు తాగునీరు విద్యుత్ భక్తులకు క్యూలైన్లు సౌకర్యం కల్పించాలని అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా గ్రామానికి నాలుగు వైపులా పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆలయ కమిటీ వారికి సూచించారు. మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జగిత్యాల డి.ఎస్.పి. వెంకటరమణ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొండూరి శాంతయ్య, ఈఓ విక్రమ్ గౌడ్, పూజారి రాజేందర్ శర్మ, ధర్మపురి సిఐ రమణమూర్తి, ఎస్సై దత్తాద్రి, గొల్లపల్లి ఎస్సై నరేష్, కానిస్టేబుల్ వేణు, సిబ్బంది గ్రామ సర్పంచ్ సిద్దంకి నర్సయ్య, ఉప సర్పంచ్ బేరా కిషోర్, సిద్దంకి మల్లారెడ్డి, బండి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ 120 గజాల ఇంటిస్థలంకై పట్టా ఇచ్చి, రూ. 15 లక్షల ఆర్థిక సహాయం చేయాలి

సిపిఐ (ఎం) జగిత్యాల జిల్లా కమిటీ




**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** పట్టణంలోని టి.ఆర్. నగర్ గుట్ట శివారు ప్రాంతంలో సర్వే నెంబరు 437/112/2 ప్రభుత్వ స్థలం 220 ఎకరాలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఇండ్లు లేని నిరుపేదల గుడిసెలు వేసుకున్నారని నేటికీ జిల్లా వ్యాప్తంగా సెంటు భూమి, ఇంటి జాగాలేని నిరుపేదలు ఇంటి స్థలం సాధించుకోవడానికి ఎంతటి పోరాటానికైనా త్యాగానికైనా సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా విద్యావంతులు, వ్యాపారవేత్తలు, సామాజిక ఉద్యమకారులు, వివిధ తరగతుల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు టిఆర్ నగర్ వద్ద సిపిఐ (ఎం) నాయకత్వంలో ఇండ్లస్థలాలకోసం పోరాటం చేస్తున్న ప్రజల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో ప్రతి ఒక్కరికి ఇంటి జాగా ఇచ్చి రూ.15 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించడం అభినందనీయం. ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ (ఎం) జగిత్యాల జిల్లా కమిటి కోరుతున్నదని అన్నారు. గత 2 నెలల నుండి వేలాది మంది నిరుపేదలు ఇంటి జాగ కోసం వర్షంలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, చలిగాలులకు తట్టుకుంటూ, పాములు, తేళ్ళు వంటివాటితో సాహసం చేస్తూ ఇంటి స్థలాలు సాధించేవరకు ఇక్కడ నుండి కదిలేది లేదని ప్రతి గుడిసెకు ఎర్రజెండా కట్టుకొని పోరాడుతున్నారని సిపిఐ.ఎం. రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ, సిపిఐ.ఎం. జిల్లా కన్వీనర్ జి. తిరుపతి నాయక్ అన్నారు.

## చిన్న పిల్లలతో భిక్షాటన చేయించడం నేరం

జిల్లా కో ఆర్డినేటర్ శ్రవణ్






**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** చిన్న పిల్లలతో భిక్షటన చేయించడం నేరమని జగిత్యాల జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ శ్రవణ్, కౌన్సిలర్ రాణి తెలిపారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో శనివారం ఇద్దరు చిన్న పిల్లలతో భిక్షాటన చేస్తున్న ఓ మహిళకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం అధికారులు సదరు మహిళను, ఇద్దరు పిల్లలను చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్ కు తరలించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్



**సికింద్రాబాద్ డిసెంబర్ 16 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందని తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్ అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నియంత పాలన ఈ ఎన్నికల్లో సమాప్తం కావడం సంతోషకరమైన విషయమన్నారు. ప్రజా సమితి తో పాటు తెలంగాణ ఉద్యమకారులు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పూర్తి మద్దతు ఇస్తామని వారికి విశ్వాసం కలిగించమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 30 రోజుల్లో ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ఒక ప్రత్యేక కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ స్వామి, ప్రధాన కార్యదర్శి సనావుల్లా, కోళ్ల జనార్ధన్, సాజిదా సికందర్, అశోక్ కుమార్, శ్రీహరి, రామిరెడ్డి, దయానంద్, లక్ష్మయ్య, దేశ్ పాండే, రాందాస్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేసినందుకు కక్షతో నోటీసు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో ఇబ్రహీంపట్నం నుండి గోధూరు వైపు వెళ్లే రోడ్డు హరితహారం సంబంధించిన మొక్కలను కొట్టివేసినారని మరియు కాల్చి వేసినారు అని నాపై కక్ష కట్టి నేను అసెంబ్లీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పనిచేయలేదని కాంగ్రెస్ పార్టీ తరపున పని చేసినాను అని మనసులో పెట్టుకొని కక్ష పూరితంగా గ్రామపంచాయతీ నుండి సర్పంచి భర్త సత్యనారాయణ ఆదేశాల ప్రకారం మీరు నాకు నోటీసు జారీ చేశారు. గతంలో సర్పంచ్ భర్త నన్ను బిఆర్ఎస్ పార్టీలోకి రమ్మని కోరిన గాని నేను బిఆర్ఎస్ పార్టీలో చేరనందున వారి పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో ప్రచారం చేసినందున నాపై కక్ష కట్టి గ్రామపంచాయతీ కార్యదర్శి అయిన మీ ద్వారా నోటీసు జారీ చేసినారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని నాకు జారీ చేసిన నోటీసులు తిరిగి వెనక్కి తీసుకోవాలని లక్కం శ్రీనివాస్ తెలిపారు.

## తరచుగా దొంగలించబడుతున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు

అనుమానితులు ఎవరైనా కనిపిస్తే ఫిర్యాదు చేయండి



**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో లోని పరిసర గ్రామాల సమస్త విద్యుత్ వినియోగదారులకు కోరునది ఏమనగా, మన జిల్లాలోని పలు గ్రామాల లోని వ్యవసాయ వినియోగదారులకు చెందిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు తరచుగా దొంగతనానికి గురవుతున్నాయి. దానివల్ల ముఖ్యముగా వ్యవసాయ వినియోగదారులకు సరిపడా నీరు లేక పంట నష్టము కలుగుతుంది. విద్యుత్ సంస్థకు అధికముగా ఆర్థిక నష్టము జరుగుతుంది. కావున ఇట్టి దొంగతనాలను అరికట్టుటకు రైతులు మరియు వినియోగదారులందరిని కోరునది ఏమనగా, మీయొక్క పరిసరాలలో కొత్త వ్యక్తులు, అనుమానితులు ఎవరైనా అనుమానాస్పదముగా తిరిగాడుచున్నట్లయితే, ట్రాన్స్ఫార్మర్ ల వద్ద రెక్కి నిర్వహించినట్టు అనిపిస్తే, వెంటనే పోలీస్ అధికారులకు మరియు విద్యుత్ ఉద్యోగులకు గాని, వెంటనే తెలియజేసి, ట్రాన్స్ఫార్మార్ వైండింగ్ కాయిల్స్, ఆయిల్ దొంగతనాలను అరికట్టుటకు మన వంతు బాధ్యతగా కృషి చేయాలని మిమ్మల్ని పేరుపేరునా వేడుకుంటున్నాము. సంస్థకు మరియు వినియోగదారులకు నష్టం వాటిల్లకుండా సహకరించగలరని జగిత్యాల ఎస్ఈ, టిఎస్ ఎన్ పిడిసిఎల్, జి. సత్యనారాయణ మనవి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎన్ఎస్ఎస్ ఛైర్మన్, ప్రోగ్రాం అధికారి



**కోరుట్ల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** పిల్లల కోసం పథకంలో తొలిమెట్టు సామూహిక ఉద్యమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో వాలంటీర్లుగా నియమించబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను శనివారం రోజున ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఛైర్మన్ మరియు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మరియు జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రోగ్రాం అధికారి,అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కే.వెంకయ్య లు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీ రామాలయం సమీపంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శివాజీ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం వాలంటీర్లు చేస్తున్న సేవలను ఆ యా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ,పిల్లల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు సామూహిక ఉద్యమాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పని చేయడం పట్ల అంకితభావం మరియు అనుభవం వస్తుందని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్య మాట్లాడుతూ, ప్రాథమిక విద్యలో విద్యార్థులకు ఆట, పాటలతో పాటు కథలు చెప్పడం ద్వారా నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు.కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా నైపుణ్యాలను పెంపొందించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వేముల మమత , ముద్రకొల రిచా, చందన, శ్రీజ, పొట్ట రాజేందర్, దుర్గాదేవి, అల్లకొండ లావణ్య, మౌనిక, ప్రతిభ, ఆఫ్రీన , ఓలవేని పూజిత, ఓలవేని కావ్య, తాన్య, నవనీత, రవీందర్ తదితరులు అందించిన సేవలను ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్, ప్రోగ్రాం అధికారి కే.వేంకయ్యలు సంయుక్తంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామేశ్వరం, వేణుగోపాల్, హనుమంత్ రావు లతో పాటు ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల నైపుణ్యాలను పెంచటానికి పిల్లల కోసం పథకాన్ని ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర కళాశాల ఉన్నత విద్య కమీషనర్ (సీసీఈ) మరియు పాఠశాల విద్య శాఖ కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ, తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ దేవసేన, కళాశాల ఉన్నత విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్లు యాదగిరి, రాజేందర్ సింగ్, ఏజీఓ బాల భాస్కర్ తో పాటు పిల్లల కోసం సిబ్బందికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆయకట్టు రైతులకు యాసంగికి నీరు

**జగిత్యాల డిసెంబర్ 16 (ప్రజామంటలు):** కాకతీయ కాలువ (లోయర్ మానేరు డ్యాం పైన) పరిధిలోని ఆయకట్టు రైతులకు ఇంజినీర్ ఇరిగేషన్ వారు యాసంగి పంటకు నీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యాసంగి పంటకు 18 డిసెంబర్ 2023 నుండి ఆయకట్టు పరిధిలోని పంటలకు నీరు ఇవ్వబడునని మొదటి ఏడు రోజులు డిస్ట్రిబ్యూటరీ 53 (జోన్-1) ఆయకట్టు పరిధి వరకు , తర్వాతి ఎనిమిది రోజులు డి53 కింది (జోన్-2) ఆయకట్టుకు - ఈ విధంగా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగునీరు ఇవ్వబడును. ఆయకట్టు రైతులందరూ గమనించ వలసిన మరో విషయం ఏమనగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో గత సంవత్సరం కంటే ఈరోజు ఉన్న నీటి సామర్థ్యం తక్కువగా ఉండి యాసంగి పంటకు బోటా బోటిగా సరిపోయే నీరు మాత్రమే ఉన్నందువలన ఆయకట్టు రైతులు విలువైన సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకొని నీటిపారుదల శాఖతో సహకరించాలని ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్ కోరారు.

prajamantalau daily pages (17-12)_times of varha main (13-2).qxd 12/17/2023 3:22 AM Page 6



# టీ10 లీగ్‌పై కన్నేసిన బీసీసీఐ




మరికొద్ది రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ కోసం ఆటగాళ్ల వేలం జరగనుంది. ఈ వేలం డిసెంబర్ 19న దుబాయ్‌లో నిర్వహించనున్నారు. మార్చి 2024లో కొత్త సీజన్ ప్రారంభమవుతుంది. 2008లో ప్రారంభమైన ఐపీఎల్.. ప్రస్తుతం 17వ సీజన్ కోసం రంగం సిద్ధమవుతోంది. ఐపీఎల్ కొత్త సీజన్‌తో, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇప్పుడు అదే తరహాలో మరో కొత్త టోర్నమెంట్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. అవును, ప్రతిదీ సరిగ్గా జరిగితే, ఈ కొత్త ఫ్రాంచైజీ టోర్నమెంట్ 2024లోనే ప్రారంభమవుతుంది. ఈసారి 10 ఫార్మాట్‌లో రావొచ్చని తెలుస్తోంది. మనీకంట్రోల్ నివేదిక ప్రకారం.. భారత బోర్డులో కొత్త క్రికెట్ లీగ్ గురించి చర్చిస్తున్నట్లు పేర్కొంది. ఈ కొత్త లీగ్ ఆలోచన బోర్డ్ సెక్రటరీ జై షా ఆలోచన, దీనికి స్పాన్సర్‌ల నుంచి కూడా మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ లీగ్ లాగా సీనియర్ స్థాయికి చెందినది కాదు. ఇది టైర్-2 లీగ్ అవుతుంది. ఇందులో క్రికెటర్లకు నిర్దిష్ట వయస్సు వరకు మాత్రమే అవకాశం ఇవ్వబడుతుంది. లీగ్ ఫార్మాట్‌కు సంబంధించి అతిపెద్ద ప్రశ్న అని నివేదికలో పేర్కొన్నారు. గత కొంత కాలంగా టీ10 ఫార్మాట్ కూడా అభిమానులను ఆకర్షిస్తోంది. అబుదాబి టీ10 లీగ్‌పై అభిమానులు, క్రికెటర్లలో చాలా ఉత్సాహం ఉంది. భారతదేశంలో ఈ ఫార్మాట్‌కు సంబంధించిన పెద్ద లీగ్ ఇంకా లేదు. ఇటువంటి పరిస్థితిలో, దీనిని ప్రయత్నించడానికి బీసీసీఐలో ఆసక్తి ఉంది. ప్రస్తుతం ఈ ఫార్మాట్‌తో ముందుకు సాగాలనే ఆలోచన ఉంది. అయితే, టీ20 ఫార్మాట్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇది కాకుండా, ఇందులో పాల్గొనే ఆటగాళ్ల గురించి పెద్ద ప్రశ్న. సహజంగానే దీన్ని కి మ్యాచ్ చేయదు. ఇటువంటి పరిస్థితిలో, ఆడే పెద్ద ఆటగాళ్లను అందులో పాల్గొనడానికి అనుమతించరు. అయితే దీనికి ఏదైనా ఏజ్ లిమిట్ ఉందా లేదా? అంటే నిర్ణీత వయస్సు వరకు ఉన్న ఆటగాళ్లను మాత్రమే ఇందులో చేర్చాల్సి ఉంటుంది. ఇది సాధ్యమయ్యే ఎంపిక కావచ్చు. దీని కారణంగా జూనియర్ స్థాయి ఆటగాళ్ళు అవకాశాలు పొందే అవకాశం ఉంటుంది. దీని కోసం కొత్త ఫ్రాంచైజీని ప్రారంభించాలా లేక ఐపీఎల్‌లోని 10 ఫ్రాంచైజీలను మాత్రమే ఇందులో పాల్గొనేలా చేయాలా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుత ఫ్రాంచైజీలతో భారత బోర్డు కుదుర్చుకున్న ఒప్పందంలో, వంటి ఏదైనా కొత్త లీగ్‌ను ప్రారంభించినప్పుడు, బోర్డు ఈ ఫ్రాంచైజీలకు మొదటి ఆఫర్ ఇవ్వవలసి ఉంటుందని నివేదికలో తేల్చారు. మహిళల ప్రీమియర్ లీగ్ ఈ కోవలోకే వస్తుంది. టోర్నీ నిర్వహణ విషయానికొస్తే, సెప్టెంబర్, అక్టోబర్‌ల విండోను ఫిక్స్ చేస్తారని తెలుస్తోంది.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ





వెల్గటూర్ డిసెంబర్ 16 ((ప్రజామంటలు): జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య మోడల్ స్కూల్ లో పాఠశాల యాజమాని బిడారి సతీష్ 7వ పడి కన్నెస్వామి అభినయశ్రీ అధ్వర్యంలో శనివారం గురుస్వామి పెండ్యాల బాలక్రిష్ణ శర్మ కరకమలములచే అయ్యప్ప దివ్య పదునెట్టాంబడి పూజ శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణ, శరణు ఘోష, కీర్తనలతో పాఠశాల ఆవరణ మారుమ్రోగింది. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప, లక్ష్మీ, సరస్వతి చిత్రపటాలను అలంకరించి పూజలు చేశారు. అయ్యప్ప అభిషేకం పదునెట్టాంబడి పూజ కన్నుల పండగగా జరిపించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ తో పాటు పరిసర గ్రామాల నుండి అయ్యప్ప దీక్షాస్వాములు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సకారియా బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలు

ఐపీఎల్ 2024 వేలం డిసెంబర్ 19న దుబాయ్‌లోని కోకా-కోలా అరేనాలో జరగనుంది. ఇందులో భారత జట్టు కోసం ఆడిన చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు. ఈ పేర్లలో ఒకటి లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ చేతన్ సకారియా అయితే, వేలానికి ముందు, అతని చర్య అనుమానాస్పదంగా కనిపించడంతో సకారియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ సౌరాష్ట్ర బౌలర్‌ను బౌలింగ్ చేయకుండా నిషేధించలేదు. కానీ, అనుమానాస్పదంగా ఉన్న ఏడుగురు బౌలర్లలో అతని పేరు కూడా ఉందని వేలానికి ముందు అన్ని ఫ్రాంచైజీలకు తెలియజేసింది. చేతన్ సకారియా రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడాడు. అతని కెరీర్‌లో 19 మ్యాచ్‌లు ఆడాడు. ఇది కాకుండా, అతను 2021 శ్రీలంక పర్యటనలో భారత జట్టు కోసం ఒక వన్డే, రెండు టీ20%×%లు ఆడగలిగాడు. అయితే, 25 ఏళ్ల బౌలర్ చర్య ఎప్పుడు నివేదించబడిందో ఎవరికీ తెలియదు. ఈ విషయం అతని సన్నిహితులకు, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు కూడా తెలియదు. చేతన్ సకారియా గాయం కారణంగా ప్రస్తుతం ఆటకు దూరంగా ఉన్నాడు. అయితే, అతన్ని గత నెలలో ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసింది. రంజీ ట్రోఫీ నుంచి సకారియా పునరాగమనం చేస్తాడని భావిస్తున్నారు. సకారియా ఆటకు దూరంగా ఉన్నాడు. ఈ సీజన్‌లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజయ్ హజారే ట్రోఫీ రెండింటితో సహా దేశీయ మ్యాచ్‌లలో ఆడలేదు. ఐపీఎల్ వేలంలో సకారియా తన బేస్ ధరను రూ.50 లక్షలుగా ఉంచుకున్నాడు.చాలా మంది దేశీయ ఆటగాళ్ల పేర్లు అనుమానాస్పద చర్యల జాబితాలో చేర్చారు. బీసీసీఐ అనుమానాస్పద బౌలర్ల జాబితాలో కొంతమంది దేశీయ ఆటగాళ్లను కూడా చేర్చారు. ఈ జాబితాలో ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన తనుష్ కొటియన్, కేరళ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన రోహన్ కున్నుమల్, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన చిరాగ్ గాంధీ, కేరళ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన సల్మాన్ నిజార్, విదర్భ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన సౌరభ్ దూబే, హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన అర్పిత్ గులేరియా కూడా ఉన్నారు. దీంతో పాటు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌కు చెందిన మనీష్ పాండే, కేఎల్ శ్రీజిత్‌లు బౌలింగ్ చేయకుండా నిషేధానికి గురయ్యారు.




## విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన సూర్యకుమార్ యాదవ్!




మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా గురువారం దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో టీ20లో భారత తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చెలరేగిపోయాడు. జోహన్నెస్‌బర్గ్‌లోని న్యూ వాండరర్స్ స్టేడియంలో సూర్య ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 56 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్సులతో 100 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో 8 సిక్సులు బాదిన సూర్య.. టీ20ల్లో టీమిండియా స్టార్ బ్యాటర్, రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టాడు. టీ20ల్లో అత్యధిక సిక్సులు కొట్టిన రెండో భారత బ్యాటర్‌గా సూర్యకుమార్ యాదవ్ నిలిచాడు. సూర్య 57 ఇన్నింగ్స్‌ల్లో 123 సిక్సులు బాదాడు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాప్‌లో ఉన్నాడు. రోహిత్ 140 ఇన్నింగ్స్‌ల్లో 182 సిక్సులు కొట్టాడు. విరాట్ కోహ్లీ 107 ఇన్నింగ్స్‌ల్లో 117 సిక్సులు బాది మూడో స్థానంలో ఉన్నాడు. మూడో టీ20కి ముందు విరాట్ రికార్డును బద్దలు కొట్టడానికి సూర్యకు మూడు సిక్సర్లు అవసరం కాగా.. ఏకంగా 8 సిక్సులు బాదాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక సిక్సులు బాదిన బ్యాటర్ రోహితే. మార్టిన్ గుప్తిల్ (173) మినహా ఎవరూ కూడా రోహిత్ దరిదాపుల్లో లేరు. టీ20ల్లో కెప్టెన్‌గా సెంచరీ బాదిన రెండో భారత సారథిగా కూడా సూర్యకుమార్ యాదవ్ రికార్డుల్లో నిలిచాడు. రోహిత్ శర్మ రెండు సార్లు కెప్టెన్‌గా శతకాలు నమోదు చేశాడు. ఇక టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో సూర్య (4) మూడో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ (4), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (4) సూర్య కంటే ముందున్నారు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా నాలుగు సెంచరీలు బాదిన బ్యాటర్‌గా సూర్య రికార్డుల్లోకెక్కాడు.



# భయపెట్టడం ఖాయం

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీ రావు ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమా నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక ఖుషీ రవి మీడియాతో ముచ్చటించారు. 'నేను ఈ కథ విన్నప్పుడు మేరీగా తల్లి పాత్ర చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ప్రయోగాలు చేయడం ఇష్టం. మేరీగా నన్ను ప్రేక్షకులు ఆదరిస్తానే నమ్మకం ఉంది. అలాగే తెలుగులో 'రుద్ర' అనే మరో సినిమా చేస్తున్నాను. అందులో నేను ట్రాన్స్ జెండర్ పాత్ర పోషిస్తున్నాను. ఇలా సవాల్‌తో కూడుకున్న పాత్రలు చేయడాన్ని నేను ఎక్కువ ఇష్టపడతాను. నేను ఏ పాత్ర పోషించినా సహజంగా ఆ పాత్రలా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తాను. శ్రీరామ్‌తో కలిసి నటించడం ఎంతో సంతోషంగా ఉంది. దర్శకుడు సాయికిరణ్, నిర్మాత యశ్వంత్ పక్కా ప్రణాళికతో చిత్రాన్ని పూర్తి చేశారు. దర్శకుడు సాయికిరణకి ఏం కావాలో స్పష్టత ఉంది. అలాగే యశ్వంత్ కావాల్సినవన్నీ సమకూర్చారు. ట్యాగ్‌లైన్‌కి తగ్గట్టుగా ఈ సినిమా కచ్చితంగా అందర్నీ భయపెడుతుంది' అని చెప్పారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్నకామెరూన్ గ్రీన్




ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ షాకింగ్ న్యూస్ చెప్పాడు. తాను చిన్నప్పటి నుంచి అరుదైన కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నానని, అది పూర్తిగా నయం కాని వ్యాధి అని తెలిపాడు. తన మూత్ర పిండాలు మిగతా వారిలా రక్తాన్ని శుద్ధి చేయవని, అవి ప్రస్తుతం 60 శాతమే పనిచేస్తున్నాయని గ్రీన్ చెప్పాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో ఆస్ట్రేలియా మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు ఎంపిక కాని గ్రీన్.. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా కామెరూన్ గ్రీన్ 'ఛానెల్ 7'తో మాట్లాడుతూ%ో% 'నాకు దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి ఉంది. ఈ విషయాన్ని నేను పుట్టినప్పుడు నా తల్లిదండ్రులకు వైద్యులు చెప్పారు. ఈ వ్యాధికి ఎటువంటి లక్షణాలు ఉండవు. కేవలం అల్ట్రాసౌండ్‌ల ద్వారానే గుర్తించాలి. మిగతా వారిలా నా కిడ్నీలు పనిచేయలేవు. ప్రస్తుతం 60 శాతం పని చేస్తున్నాయి. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఇతర వ్యక్తుల వలె నేను శారీరకంగా ప్రభావితం కాలేదు. ఈ వ్యాధిలో ఐదు దశలు ఉన్నాయి. మొదటి దశ ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది. ఐదవ దశలో కిడ్నీ మార్పిడి లేదా డయాలసిస్ చేయాలి. ఇప్పుడు నేను స్టేజ్-2లో ఉన్నాను. వాటిని బాగా చూసుకోకపోతే పాడయ్యే ప్రమాదముంది' అని తెలిపాడు. తాను 12 ఏళ్లకు మించి బతకలేనని మా తల్లిదండ్రులకు వైద్యులు చెప్పారని, ఇన్ని ఏళ్లు బాగా ఉన్నందుకు సంతోషంగా ఉందని కామెరూన్ గ్రీన్ తెలిపాడు. గ్రీన్ తల్లి టార్సీ 19 వారాల గర్భంతో ఉండగా.. స్కానింగ్‌లో ఈ విషయం బయటపడింది. గ్రీన్ 12 ఏళ్ల కంటే ఎక్కువ బతకడని ఆ సమయంలో వైద్యులు చెప్పినట్లు తండ్రి గ్యారీ చెప్పాడు. గ్రీన్ పుట్టిన తర్వాత ఇంక్యుబేటర్ లో ఉంచారని తెలిపాడు. ఇక 24 ఏళ్ల గ్రీన్ ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడనున్నాడు. ఇటీవల ఆర్‌సీబీ గ్రీన్‌ను ముంబై ఇండియన్స్ నుంచి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. గ్రీన్ కోసం ఆర్‌సీబీ రూ. 17.5 కోట్లు వెచ్చించింది.

## 26 తరవాత గేమ్‌ఛేంజర్ తదుపరి షెడ్యూల్




గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ తేజ్, అగ్ర దర్శకుడు శంకర్ కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' . దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కియారా అద్వాణీ కథానాయిక. ఈ సినిమాపై బజ్ పీక్స్‌లో ఉంది. అయితే సరైన అప్‌డేట్ రావడం లేదు, శంకర్ 'భారతీయుడు-2 సినిమాతో బిజీగా ఉన్నారు. దాంతో ఈ చిత్రం షూటింగ్ వాయిదా పడుతోంది. ఇటీవల మైసూర్ షెడ్యూల్ జరిగింది. ఈ షెడ్యూల్ పూర్తి కావడంతో టీమ్ బ్రేక్‌లో ఉన్నారు. తదుపరి షెడ్యూల్ కోసం టీమ్ రెడీ అవుతోంది కానీ ఎప్పుడనే అప్‌డేట్ లేదు. తాజాగా వైరల్ అవుతున్న వార్తల ప్రకారం డిసెంబర్ 26న గేమ్ ఛేంజర్ నెక్ట్స్ షెడ్యూల్ చేయడానికి శంకర్, చరణ్ రెడీ అయ్యారని తెలుస్తోంది. ముందు కొత్త సంవత్సరం రాబోతుంది కాబట్టి ఈ షెడ్యూల్ చిన్నగానే ఎ÷-లాన్ చేశారట. డిసెంబర్ 26 నుంచి 30 వరకు మాత్రమే ఈ షార్ట్ షెడ్యూల్ జరగనుందని సమాచారం. జనవరి నుంచి బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ కంప్లీట్ చేస్తే గేమ్ ఛేంజర్ సినిమా 2024 ఫిబ్రవరిలో చిత్రీకరణ పూర్తయ్యే అవకాశం ఉంది. ఇదే ఎ÷-లాన్ వర్కవుట్ అయితే సమ్మర్‌లో ఈ చిత్రం విడుదలకు రెడీ అయ్యే అవకాశం ఉంది. దీనిపై చిత్ర బృందం ఏదైనా అప్‌డేట్ ఇస్తే బావుంటుందని మెగా అభిమానులు కోరుకుంటున్నారు. ఈ చిత్రం తర్వాత రామ్‌చరణ్ బుచ్చిబాబు దర్శకత్వంలో ఓయ చిత్రం చేయనున్నారు.

## శృతి లుక్స్ విడుదల



టాలీవుడ్ యాక్టర్ అడివి శేష్ గూడాఛారి-2 సినిమాతో పాటు చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఓ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా షనియల్ డియో అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కానుండగా.. శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో శృతి హాసన్ ఉండగా.. ఆమె కోపంగా ఉండడానికి అతడి ఫైర్ కారణం'. అని పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

## స్నేహమంటే ఇదేరా..




స్నేహమంటే ఇదేరా..నాగార్జున నటిస్తున్న తాజా చిత్రం 'నా సామిరంగ'. నూతన దర్శకుడు విజరు బిన్నీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ఫ్రెండ్ షిప్‌కి మంచి ప్రాముఖ్యత ఉంది. సినిమాలోని ఆ లేయర్‌ని ఒక గ్లింప్స్ ద్వారా మేకర్స్ రివీల్ చేసి అందర్నీ సర్‌ప్రైజ్ చేశారు. అలాగే ఇందులో అల్లరి నరేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'అంజి'గా ఆయన పాత్రను గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు. ఇది కేవలం పాత్రను పరిచయం చేయడానికే కాదు, అల్లరి నరేష్‌తో నాగార్జునకు ఉన్న రిలేషన్‌ని చాలా అద్భుతంగా చూపించింది. మాటొచ్చేత్తది అనేది తను తరుచుగా వాడే మాటే. ఇది మాట మీద నిలబడే వ్యక్తిగా అతని పాత్రను సూచిస్తుంది. శివేంద్ర దాశరథి పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా చూపించగా, కీరవాణి తన ఆకర్షణీయమైన సంగీతంతో విజువల్స్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చారు. గ్లింప్స్ ద్వారా ఈ సినిమా టీజర్‌ను త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఆషికా రంగానంద్ ఈ చిత్రంలో కథానాయిక. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

# ప్రభాస్ అంటే ఇష్టం లేని వారెవరు

### సలార ప్రతినాయకుడు పృథ్వీరాజ్ సుకుమారన్




'ప్రభాస్‌ని ఎవరైనా ఇష్టపడతారు. నాకు చాలా తక్కువ మంది స్నేహితులు ఉన్నారు. నేనూ తరచూ మాట్లాడే వ్యక్తుల్లో ప్రభాస్ ఒకరు. సెట్‌లో అందరినీ జాగ్రత్తగా చూసుకుంటాడు. అందరి కోసం భోజనం తెప్పిస్తాడు. తన చుట్టూ ఉండేవాళ్లు ఆనందంగా ఉండేలా చూస్తాడు. అభిమానులు ఆయన్ను డార్లింగ్ అని ఎందుకంటారో అప్పుడే అర్థమైందని పృథ్వీరాజ్ సుకుమారన్ అన్నారు. ప్రభాస్ హీరోగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్'ఈ నెల 22న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సలార్'లో ప్రభాస్ దేవా పాత్రలో పవర్‌ఫుల్‌గా కనిపించనున్నాడు. నేను వరదరాజ మన్నార్‌గా కనిపిస్తా. నా కెరీర్‌లో ఇంత గొప్పపాత్ర చూడలేదు. ఈ తరహా కథలో నటించాలని చాలాకాలంగా ఎదురుచూస్తున్నా. 'సలార్'తో నా కల నెరవేరింది. ఇప్పటి వరకు టీజర్, ట్రైలర్‌లో చూసింది చాలా తక్కువ. ఇందులో యాక్షన్ మాత్రమే కాదు.. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉన్న కథ ఇది. థియేటర్‌కు వచ్చిన వారంతా మంచి సినిమా చూశామన్న ఫీలింగ్‌తో బయటకు వస్తారు. ఈ చిత్రంలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా హిట్ అవుతుందని పూర్తి నమ్మకంగా ఉంది 'సలార్' రెండో భాగం లీడ్ కూడా అద్భుతంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం చిత్ర బృందం ప్రచారం ముమ్మరంగా చేస్తోంది. అభిమానులు వినూత్న రీతిలో సినిమాపై అభిమానం చాటుతున్నారు. కెనడాలోని ప్రభాస్ అభిమానలు ఆరు హెలికాప్టర్లతో ప్రభాస్‌కు ఎయిర్ సెల్యూట్ చేశారు. 'సలార్' లుక్‌కు సంబంధించిన భారీ పోస్టర్‌ను ఏర్పాటు చేసి దాని పైన ఒకేసారి ఆరు హెలికాప్టర్లు గాల్లో ఎగురుతూ సెల్యూట్ చేసేలా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోను హోంబలే సంస్థ ట్వీట్ చేయగా వైరల్ అవుతోంది. ఈ చిత్రం మొదటి టికెట్‌ను దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశారు.

## సలార్‌లో కదిలించే ఏమోషన్స్ ఉంటాయి హీరో ప్రభాస్ వెల్లడి

సలార్' చిత్రంలో యాక్షన్‌తో పాటు హృదయాన్ని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి. ఈ తరహా పాత్ర నేను ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్‌లో ఇదొక విభిన్నమైన చిత్రం' అన్నారు అగ్ర హీరో ప్రభాస్. ఆయన కథానాయకుడిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ సంస్థ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం 'సలార్' ఈ నెల 22న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ప్రభాస్ సినిమా తాలూకు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. 'సలార్' ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. పాత్రల మధ్య చక్కటి భావోద్వేగాలు ఉంటాయి. నన్ను ఇప్పటివరకు చూడనటువంటి పాత్రలో చూస్తారు. ప్రశాంత్‌నీల్‌తో సినిమా అనుకున్నప్పుడు.. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను అతని ముందుంచాను. అందరికి రీచ్ అయ్యేలా సినిమా ఉండాలని చర్చించాం. నా ఐడియాస్‌లో కొన్ని ప్రశాంత్‌కు నచ్చాయి. ఇద్దరం కలిసి వర్క్‌షాప్స్ చేశాం. ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా సరదాగా షూటింగ్ జరిగింది. షూటింగ్ ఆరంభమైన నెలరోజుల్లోనే మేమిద్దరం మంచి స్నేహితుల మయ్యాం. దర్శకుడు ప్రశాంత్‌నీల్ హీరోలను గొప్పగా చూపించాలని తపిస్తాడు. ఈ సినిమాలో నా పాత్రను కూడా పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దాడు. ఈ పాత్ర కోసం నేను ప్రత్యేకంగా కష్టపడలేదు. క్యారెక్టర్ డిమాండ్ మేరకు కాస్త కండలు పెంచాలని దర్శకుడు చెప్పారు. ఆయన కోరుకున్నట్లుగా ఫిట్‌గా తయారయ్యాను. ఈ సినిమాలో రెండు పాత్రల మధ్య చక్కటి సోదర భావం కనిపిస్తుంది. సినిమా వ్యవధి 2 గంటల 55 నిమిషాలు ఉంటుంది. యాక్షన్ ఘట్టాలు అభిమానులకు కొత్త అనుభూతిని అందిస్తాయని చెబుతున్నారు.

## సలార్ తొలి టిక్కెట్ కొన్న జక్కన్న

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం సలార్ పార్ట్ 1 కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న విడుదల కానుంది. మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక ఎప్పుడెప్పుడా అని ఈ సినిమాని చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక శుక్రవారం కర్ణాటకలో 'సలార్' అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా తొలి టిక్కెట్‌ను టాలీవుడ్ స్టార్ దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య 70ఎంఎం థియేటర్‌లో భారీ ధరకు ఫస్ట్ టికెట్ ను బుక్ చేసుకున్నారు జక్కన్న. ఇక ఈ టికెట్ ధర చూసుకుంటే.. అక్షరాలా 10,116 రూపాయలు అని సమాచారం. ఇక రాజమౌళి ఫస్ట్ టికెట్‌ను ఇంత ధరకు కొనడంతో.. ఈ మూవీపై అంచనాలు మరింతగా పెరిగాయి. కాగా ఈ సినిమా.. నైజాం హక్కులను మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకున్నారు.




## త్వరలోనే ఓటిటిలోకి మంగళవారం




టాలీవుడ్ హీరోయిన్ పాయల్ రాజ్‌పూత్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మంగళవారం. ఆర్ ఎక్స్ 100 ఫేమ్ అజయ్ భూపతి ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ సంయుక్తంగా దీనిని నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్ళై, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మిస్టీరియస్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా నవంబర్ 17న విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా డైరెక్షన్ పరంగా అజయ్ భూపతికి మంచి మార్కులు పడ్డాయి. ఇక థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ఈ సినిమా ఓటీటీ హక్కులను దక్కించుకున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌పై డిస్నీ నిర్వహకులు అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే ఈ సినిమా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 26న మంగళవారం రోజునే స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమా కథలోకి వెళితే.. ఒక ఊర్లో ప్రతి మంగళవారం అక్రమసంబంధం కలిగివున్న జంట భయంకరంగా హత్యకు గురవుతుంటారు. వారి బండారాన్ని ఓ అగంతకుడు ఊళ్లో ఏదో ఒక గోడమీద రాసి ఆ జంటను చంపుతుంటాడు. ఆ మిస్టరీని ఛేదించటానికి లేడీ ఎస్ఐ రంగంలోకి దిగుతుంది. కానీ ఊరు సహకరించదు. అసలు ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో తెలుసుకోటానికి ఊరఊ÷ఎరూ నడుంబిగించి రాత్రుళ్లు వెతకడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆ ఊరుకి సంబంధించిన ఓ కుర్రాడు గోడమీద రాస్తూ ఊరిజనానికి దొరికిపోతాడు. వాడ్ని తన్నీ స్టేషన్‌కి అప్పజెబుతారు. అయితే, మరణించిన శవాల పోస్ట్‌మార్టం రిపోర్ట్ ప్రకారం చంపింది ఆ దొరికిన కుర్రాడు కాదు. దాంతో అతడ్ని పోలీసులు వదిలేస్తారు. ఇంతకీ ఆ హత్యలకు కారణం ఏంటి..ఎవరు చంపుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలినకథ.

## ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత మహిళల జట్టు విజయం




ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఇంగ్లండ్ మహిళల జట్టు తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత మహిళల జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు శుభారంభం లభించలేదు. ఆ తర్వాత 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన భారత జట్టును మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మెన్స్ ఆదుకున్నారు. అరంగేట్ర ఆటగాళ్లు శుభా సతీష్ (69), జెమీమా రోడ్రిగ్స్ (68) అర్ధ సెంచరీలు చేసి జట్టును తొలి షాక్ నుంచి కాపాడగా, ఆ తర్వాత యాస్తిక భాటియా (66), దీప్తి శర్మ (67) అర్ధ సెంచరీలతో మెరిశారు. దీంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 428 పరుగులకు ఆలౌటైంది. దీని తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టు భారత బౌలర్ల కచ్చితమైన ధాటికి తడబడింది. ముఖ్యంగా స్పిన్నర్ దీప్తి శర్మ బంతులను ఎదుర్కొనేందుకు నానా తంటాలు పడుతున్న ఇంగ్లండ్ బ్యాట్స్ మెన్ పెవిలియన్ పరేడ్ నిర్వహించారు. ఫలితంగా ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 136 పరుగులకే ఆలౌటైంది. టీమిండియా తరపున దీప్తి శర్మ 7 పరుగులిచ్చి 5 వికెట్లు తీయగా, స్నేహ రాణా 2 వికెట్లు తీసి మెరిసింది. 292 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు షఫాలీ వర్మ (33), స్మృతి మంధాన (26) శుభారంభం అందించారు. ఆ తర్వాత జెమీమా 27 ??పరుగులు చేయగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అజేయంగా 44 పరుగులు చేసింది. దీంతో 2వ రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 6 వికెట్లు కోల్పోయి 186 పరుగులు చేసింది. అయితే, మూడో రోజు ఆట ప్రారంభానికి ముందే డిక్లేర్ చేసి ఇంగ్లండ్ జట్టును రెండో ఇన్నింగ్స్‌కు ఆహ్వానించింది.

479 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టుకు తొలి షాక్ ఇవ్వడంలో టీమిండియా బౌలర్లు సఫలమయ్యారు. టామీ (17), పూజా వస్త్రాకర్, సోఫియా డంక్లీ (15), నాట్ షివర్-బ్రంట్ (0), హీథర్ నైట్ (21)లను క్లీన్ బౌల్డ్ చేయడం ద్వారా రేణుకా సింగ్ తొలి విజయాన్ని అందుకుంది. మరోవైపు దీప్తి శర్మ డేనియల్ వ్యాట్ (12), అమీ జోన్స్ (5)లను పెవిలియన్‌కు చేర్చింది. ఆ తర్వాత రాజేశ్వరి గైక్వాడ్ బౌలింగ్ లో సోఫీ ఎక్లెస్టోన్ (10) వికెట్ కోల్పోయింది. చివరకు ఇంగ్లండ్‌ను కేవలం 131 పరుగులకే ఆలౌట్ చేయడంతో టీమిండియా 347 పరుగులతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది.

ఇండియా ప్లేయింగ్ స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ రాణా, శుభా సతీష్, పూజ వస్త్రాకర్, రేణుకా ఠాకూర్ సింగ్, రాజేశ్వరి గైక్వాడ్.

ఇంగ్లండ్ ప్లేయింగ్ : టామీ బ్యూమాంట్, సోఫియా డంక్లీ, హీథర్ నైట్ (కెప్టెన్), నాట్ స్కివర్-బ్రంట్, డేనియల్ వాట్, అమీ జోన్స్ (వికెట్ కీపర్), సోఫీ ఎక్లెస్టోన్, షార్లెట్ డీన్ , కేట్ క్రాస్, లారెన్ ఫైలర్, లారెన్ బెల్.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com